PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 4 | విజయవాడ, ఆదివారం 4 ఆగస్టు 2024 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 4 August 2024 | Rs

పాలస్తీనా ప్రజలకు సంఘీభావ వెల్లువ

- సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని పిలుపు
- తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని హితవు
- ఢిల్లీలో వామపక్షాల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

5

షూటింగ్‌లో మనుకు హ్యాట్రిక్ మిస్

- ఆర్చరీ క్వార్టర్స్‌లో ఓడిన దీపిక కుమారి

6

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు!

అమెరికా అండతో రెచ్చిపోతున్న నెతన్యాహు

నేతల టార్గెట్‌గా హత్యలు

ప్రతీకారం తప్పదన్న ఇరాన్

టెహ్రాన్: గాజాసిటీ: హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే హత్యానంతరం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. హమాస్ నేత హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరోసారి హెచ్చరించారు. మరోవైపు అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చేందుకు పావులు కదుపుతోంది. యుద్ధ విస్తరణకు పూనుకున్న ఇజ్రాయిల్‌కు రక్షణగా అమెరికా మరిన్ని యుద్ధ విమాన వాహక నౌకలను మధ్య ధరా సముద్రం వైపు తరలిస్తుండడంతో పశ్చిమాసియాను యుద్ధ మేఘాలు కమ్ముకొస్తున్నాయి. పలు అంతర్జాతీయ విమాన సంస్థలు ముందస్తు జాగ్రత్తగా ఇజ్రాయిల్‌కు తమ విమాన సర్వీసులను నిలిపివేశాయి. దీంతో వివిధ దేశాల పౌరులు అక్కడ చిక్కుకుపోయారు. చమురు సంపన్నమైన ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఆకాశాన్నంటే ప్రమాదముందని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. గత పదేళ్లలో భారత విదేశాంగ విధానాన్ని అమెరికా, ఇజ్రాయిల్ అనుకూల విధానంగా మార్చిన మోడీ ప్రభుత్వానికి ఇదొక గడ్డు పరీక్ష. ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడమంటే ఇరాన్‌ను దూరం చేసుకోవడమే అవుతుంది. ఇది ఆర్థికంగా మన దేశ ప్రయోజనాలను తీవ్రంగా నష్టపరుస్తుందని పలువురు ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయిల్‌లో ఉన్న తమ పౌరులను ఇంటిపట్టునే ఉండాలని,అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని ఇజ్రాయిల్‌లోని తన ఎంబసీ ద్వారా భారత విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయిల్‌లో దెబ్బ తిన్న ప్రాంతాల్లో నిర్మాణ పనులు చేపట్టడం కోసం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో మన నిర్మాణ కార్మికులు అక్కడ పనిచేస్తున్న సంగతి తెలిసిందే.

ప్రాంతీయ యుద్ధం దిశగా..

గత వారం ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు అమెరికా పర్యటించి వచ్చిన తరువాత దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చే యత్నాలు జోరందుకున్నాయి. హమాస్‌నేత హత్య అమెరికా డైరక్షన్ ప్రకారమే ఇజ్రాయిల్ నిర్వహించినట్లు ఆధారాలున్నాయని ఇరాన్ పేర్కొంది. హనియే హత్య జరిగిన రోజే ఐరాస భద్రతా మండలి అత్యవసర సమావేశం జరిపి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై చర్చించింది. ఐరాసలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావనీ మాట్లాడుతూ, హనియే హత్యకు అమెరికా, ఇజ్రాయిల్‌దే బాధ్యత అన్నారు. హనియే హత్యకు ముందు ఇజ్రాయిల్ లెబనాన్, ఖతార్ సిరియా, యెమెన్‌లపై దాడులకు పాల్పడింది. దక్షిణ లెబనాన్‌పై జరిపిన డ్రోన్ల దాడిలో హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లా కు కుడి భుజంగా ఉన్న ఫాద్ సక్రీ చనిపోయాడు. అంతకు ముందు యెమెన్ పోర్టులోని హౌతీ తిరుగుబాటు దారుల స్థావరంపై ఇజ్రాయిల్ ఇదే విధమైన దాడి చేసింది. సిరియా, ఇరాక్‌లపైనా కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఇరాన్ గడ్డపై హనియేను హత్య చేయడం ద్వారా ఆ దేశ రాజకీయ నాయకత్వానికి, సైన్యానికి నేరుగా సవాల్ విసిరినట్లైంది.. ఒక వైపు గాజాపై మారణ కాండ కొనసాగిస్తూ, మరో వైపు హమాస్, దాని మిత్ర పక్షాలకు చెందిన సంస్థల నాయకులను లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం వంటి నీచమైన చర్యలకు నెతన్యాహు పాల్పడుతుండడం పట్ల అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గత పది మాసాల్లో గాజాలో సాగిస్తున్న ఇజ్రాయిల్ దాష్టీకాలకు 40 వేల మంది చనిపోయారన్న లెక్కలు తప్పు అని, ఈ దాడుల్లో లక్షా 86 వేల మంది చనిపోయారని బ్రిటన్‌కు చెందిన ప్రముఖ సైన్స్ జర్నల్ లాన్సెట్ వెల్లడించింది.

యుద్ధ విస్తరణకు సిద్ధంగా ఉండాలని నెతన్యాహు ఇజ్రాయిల్ సైన్యానికి పిలుపునివ్వడం చూస్తుంటే రానున్న రోజుల్లో పరిణామాలు ఇంకెంత భయంకరంగా ఉంటాయోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇదిలా ఉండగా ప్రపంచ శాంతి పరిరక్షణ మండలి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం భారత్‌తో సహా చాలా దేశాల్లో ఇజ్రాయిల్ దాష్టీకాలకు వ్యతిరేకంగా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించారు.

ఇజ్రాయిల్‌కు మద్దతుగా పశ్చిమాసియాలో అమెరికన్ సైన్యం

రొయ్యల పరిశ్రమలో క్లోరిన్ లీకేజీ
- కార్మికులకు అస్వస్థత

3

రాజయ్య ఆశయ సాధనకు కృషి
- వర్ధంతి సభల్లో వక్తలు

దళిత బాలుడిపై దాష్టీకం
- స్తంభానికి కట్టేసి దాడి

2

సమస్యలు పరిష్కరించండి
- సిఎంకు ప్రజాసంఘాల వినతి

కౌలురైతులకు త్వరలో కొత్త చట్టం

- సహకార వ్యవస్థలో ఇ-కెవైసి అమలు
- సహకార సంఘాల్లో అవినీతిపై విచారణకు ఆదేశం
- అచ్చెన్నాయుడు వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం-2019 (సిసిఆర్‌సి)ని రద్దు చేసి త్వరలో నూతన కౌలు రైతుల చట్టాన్ని తీసుకువస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో శనివారం నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కౌలు రైతులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో 90శాతానికి పైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారని, సిసిఆర్‌సి పేరిట అనాలోచిత చట్టాన్ని తెచ్చి అన్నదాతలను గత ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే సిసిఆర్‌సి కార్డు ఇవ్వాలని వైసిపి ప్రభుత్వం మెలికపెట్టడంతో ప్రయోజనాలు రైతులకు అందక అన్యాయం జరిగిందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

సహకార వ్యవస్థలో ఇ-కెవైసి అమలు చేసి పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. కౌలు రైతులకు సులభంగా రుణాలు రుణాలు అందే పరిస్థితి రావాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి) సమావేశంలో సిఎం చంద్రబాబు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు. పెత్తందారులకు కాకుండా పేదలకు ,నిజమైన రైతులకు రుణాలివ్వాలని, డిజిటలైజేషన్‌తో అక్రమాలకు తావు లేకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రతి రైతు భూమిని వెబ్‌ల్యాండ్‌లో పెట్టి గత ప్రభుత్వంలో జరిగిన పొరబాట్లు జరగకుండా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లో ఆప్కాబ్, డిసిసిబి సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సహకార శాఖల స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ఎస్ రెడ్డి, ఆప్కాబ్ ఎమ్‌డి ఆర్ఎస్ రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ ఎ. బాబు పాల్గొన్నారు.

ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

సెయిల్‌లో విలీనం

సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

- సిఎంకు విశాఖ ఉక్కుపోరాట కమిటీ విజ్ఞప్తి
- సొంత గనులు కేటాయించాలి
- నూరుశాతం ఉత్పత్తితో నడిపించడం కేంద్రం బాధ్యత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ స్టీల్ ప్లాంటును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)లో విలీనం చేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబుకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్ నరసింగరావు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శనివారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేసింది. సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా ప్లాంటుకున్న తక్షణ సమస్యలు పరిష్కరించవచ్చని పోరాట కమిటీ ప్రతినిధులు సిఎంకు వివరించారు. స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతని, ఆ దిశలో కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని కోరారు. దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు ఉన్నాయని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కావాల్సిన సొంత గనులు (క్యాప్టివ్‌మైన్స్) కేంద్రం సమకూర్చకపోవడంతో ప్రతి సంవత్సరం విశాఖ స్టీల్‌ప్లాంట్ మిగిలిన స్టీల్ ప్లాంట్ల కన్నా అదనంగా రూ.3వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని వివరించారు. కార్మికులు నూరు శాతం ఉత్పత్తిని పెంచడానికి సుముఖంగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వమే బ్లాస్ట్‌ఫర్నేస్‌ను కావాలని మూసివేయడమే ఉత్పత్తి తగ్గడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం సొంత గనులు కేటాయించకపోవడంతోపాటు గత మూడేళ్ల నుంచి ఉత్పత్తిని 40శాతం తగ్గించడం వల్ల స్టీల్‌ప్లాంట్ నష్టాలకు గురైందన్నారు. అదాని పోర్టు నుంచి ముడి సరుకు రాలేదని నెల రోజులు ఉత్పత్తిని నిలిపివేశారన్నారు. ఉత్పత్తి నూరు శాతం జరిగితే లాభాలు వస్తాయన్నారు. విజయనగరంలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండు క్వార్ట్జ్ మైన్స్ లీజును రెన్యువల్ చేయాలని వారు సిఎంకు విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు గనులు కేలాయించడం, ముడిసరుకు సరఫరా చేయడం, వర్కింగ్ కేపిటల్ సర్దుబాటు చేయడం, వడ్డీల మీద మారటోరియం ప్రకటించడం తదితర అంశాలు కేంద్ర ప్రభుత్వ బాధ్యతేనని చెప్పారు. యూనియన్ నేతల వినతిపై సిఎం స్పందిస్తూ విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలపై చర్చిద్దామని హామీనివ్వడంతో పాటు ఉత్పత్తిని పెంచడానికి కార్మిక సంఘాలు, కార్మికులు సహకరిం చాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పోరాట కమిటీ ఛైర్మన్లు డి. ఆది నారాయణ, సిహెచ్ నరసింగరావు, మంత్రి రాజశేఖర్, కన్వీనరు కెఎస్ఎన్ రావు, విల్లా రామ్మోహన్ ఉన్నారు.

యాష్‌పాండ్‌కు గండి

- పొలాల్లోకి బూడిద నీరు
- భయాందోళనలో పలు గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు సమీపంలోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎపి జెన్‌కో) యాష్‌పాండ్ (బూడిద చెరువు)కు శనివారం గండిపడింది. దీంతో, బూడిద నీరు సమీప పొలాలను ముంచెత్తుతోంది. దీని సమీపంలోని గ్రామాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఎపి జన్‌కోలో బొగ్గు ఆధారంగా 1,600 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రతి రోజూ జరుగుతోంది. బొగ్గు వినియోగం తర్వాత నీరు, బూడిద కలిసి వైపుల ద్వారా బయటకు వస్తుంది. ఈ బూడిదను నిల్వ చేయడానికి 300 ఎకరాల్లో యాష్‌పాండ్‌ను ఏర్పాటు చేశారు. దీని కట్టలు బలహీనంగా ఉండడంతో శనివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో 16 అడుగుల ఎత్తున పొర్లు కట్టకు ఎడమ వైపు గండిపడింది. బూడిద, నీరు కలిసి ఆముదాలపాడు, మిట్టపాలెం, ముసునూరివాని పాలెం పొలాల్లోకి కొట్టుకొస్తోంది. దీంతో, పొలాలన్నీ బూడిదతో నిండిపోతున్నాయి. సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జెన్‌కో అధి కారులు వచ్చి పరిశీలించినా అర్ధరాత్రి వరకూ గండిని పూడ్చలేకపోయారు. ఈ బూడిద గ్రామాలను, పొలాలను చుట్టుముడుతోంది. ఎప్పుడు ఏమి జరుగుతోందోనని ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. చీకటి పడడంతో అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.

ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూ శారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడు తున్న ఆమె ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొం దుతూ పరిస్థితి విషమించి శనివారం తుదిశ్వాస విడిచారు. భరత నాట్యం, కూచిపూడి నృత్యంతో భారత దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేసిన యామినీ తెలుగింటి ఆడపడుచు. కళాత్మక మేధావి ఎం.కృష్ణమూర్తి దంపతులకు చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1940లో ఆమె జన్మించారు. క్షీరసాగర మథనంలో మోహినిగా, భామా కలాపంలో సత్యభామ, ఉషాపరిణయంలో ఉషగా, శశిరేఖా పరిణయంలో శశిరేఖగా ఎన్నో నృత్యరూపకాల్లో పలు పాత్రలను పోషించి ప్రశంసలు పొందారు. శ్రీవెంకటేశ్వర విశ్వవి ద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకొన్నారు. 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది.

క్రిమినల్ కేసు పేరుతో తొలగింపు చెల్లదు

- హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉందని చెప్పి ఉద్యోగిని సర్వీస్ నుంచి నేరుగా తొలగించడం చట్ట వ్యతిరేకమని హైకోర్టు తీర్పు చెప్పింది. ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి, విచారణ జరపాలని, ఇవేమీ చేయకుండా ఉద్యోగం నుంచి తొలగించడం చెల్లదని జస్టిస్ ఎన్ హరినాథ్ తీర్పు చెప్పారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం రామతీర్థానికి చెందిన కె.ధనలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేసి, ఆ తరువాత సూపర్‌వైజర్ గ్రేడ్ 2 పోస్టుకు ఎంపికయ్యారు. 2008 డిసెంబరు 11న ఎసిబి అధికారులు ఆమెపై కేసు నమోదు చేశారు. మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ ఫిర్యాదు మేరకు డిసెంబరు 14న అధికారులు ఆమెను ఉద్యోగం నుంచి తీసేయడాన్ని హైకోర్టు రద్దు చేసింది. ఎసిబి కోర్టు ఆమెను నిర్దోషిగా తేల్చినందున నాలుగు వారాల్లోగా తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, బకాయిల్లో 50 శాతాన్ని చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

బాధితులను ఆదుకోండి

- ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి
- వరద ప్రభావిత గ్రామాల్లో నాయకుల పర్యటన

ప్రజాశక్తి- ఎటపాక, అమలాపురం

గోదావరి వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. అల్లూరి జిల్లా వరరామచంద్రపురం మండలం శ్రీరామగిరి పంచాయతీ పరిధిలోని ముంపు గ్రామాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ఆధ్వర్యాన ఒక బృందం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడశకుర్రు పల్లిపాలెంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి ఆధ్వర్యాన మరో బృందం శనివారం పర్యటించింది. బాధితులను పరామర్శించింది. వారి సమస్యలను, ఇబ్బందులను, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా మంతెన సీతారాం మాట్లాడుతూ పోలవరం విలీన మండలాలు నాలుగు గోదావరి, శబరి వరదలకు 15 రోజులపాటు ముంపులోనే ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపైనే దృష్టి పెట్టి నిర్వాసితులను గాలికి వదిలేయడంతో ఈ మండలాల్లోని వందలాది కుటుంబాలు వరదలకు జలదిగ్బంధంలో చిక్కుకొని తీవ్ర కడగండ్లు అనుభవించాయని తెలిపారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో వరద బాధితులు కొద్దిపాటి సామాన్లతో కొండలు, గుట్టల్లో తలదాచుకోవాల్సి వచ్చిందన్నారు. వరదల సమయంలో గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు. వరద బాధితులకు తక్షణ సహాయంగా మూడు నెలలపాటు 75 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు ఇవ్వాలని, ప్రతి కుటుంబానికీ రూ.10 వేలు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నాలుగు మండలాల్లో 160 గ్రామాల్లో పూర్తిగా, పాక్షికంగా ఇళ్లు, పశువుల నష్టం జరిగిందని, తక్షణం ఎన్యూమరేషన్ ప్రారంభించి నష్టపరిహారాన్ని అంచనా వేయాలని కోరారు. పూర్తిగా నష్టపోయిన ఇంటికి రూ.2 లక్షలు, పాక్షికంగా నష్టపోయిన ఇంటికి రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ తదితరులు ఉన్నారు. పల్లిపాలెంలో రమాదేవి మాట్లాడుతూ గ్రామంలోని మిగతా 2లో

శ్రీరామగిరి పంచాయతీలో వరద బాధితులను పరామర్శిస్తున్న మంతెన సీతారాం తదితరులు

వయనాడ్ బాధితులకు ప్రత్యేక టౌన్‌షిప్

- 215 మంది చనిపోయినట్లు నిర్ధారణ
- మరో 206 మంది ఆచూకీ గల్లంతు
- ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటన

తిరువనంతపురం : భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడి సర్వం కోల్పోయిన బాధిత కుంటుంబాలను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం అన్ని విధాలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ విపత్తు కారణంగా కుటుంబ సభ్యులను కోల్పోవడమే కాకుండా ఇళ్లు కూడా ధ్వంసమై నిరాశ్రయులుగా మారినవారికి ప్రత్యేకంగా ఒక టౌన్‌షిప్ నిర్మిస్తామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో చెప్పారు. ప్రస్తుతం సహాయక చర్యలు చురుగ్గా సాగుతున్నాయని, గల్లంతైనవారిని గుర్తించడం, రక్షించడం, వెలికితీయడంపైనే ప్రస్తుతం తాము ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ఆ తర్వాత పునరావాసానికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. బాధిత ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పోలీసులు, సైనికులు, వివిధ సంఘాల కార్యకర్తలు ధీరోచితంగా సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విపత్తులో ఇంకా 206 మంది ఆచూకీ తెలియాల్సి ఉందని చెప్పారు. ఇప్పటి వరకు 215 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. వీరిలో 98 మంది పురుషులు, 87 మంది మహిళలు, 30 మంది చిన్నారులు ఉన్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 143 శరీర భాగాలు లభ్యమయ్యాయి. 212 మతదేహాలు, 140 శరీర భాగాల పోస్టుమార్టం పూర్తయిందని ఆయన వెల్లడించారు. 148 మంది మతదేహాలను బంధువులు గుర్తించారని, వీరిలో 119 మంది మృతదేహాలను వారి బంధువులకు అప్పగించామని చెప్పారు. ఇంకా 67 గుర్తుతెలియని మృతదేహాలు ఉన్నట్లు తెలిపారు. 87 శరీర మిగతా 5లో

బార్ కౌన్సిల్ రికార్డు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర బార్ కౌన్సిల్ చరిత్రలో రికార్డు స్థాయిలో ఒకేరోజు 842 మందిని న్యాయవాదులుగా ఎన్‌రోల్ చేసింది. వాళ్లతో న్యాయవాదులుగా బార్ కౌన్సిల్ సభ్యులు గంటా రామారావు, చలసాని అజయ్ కుమార్, కార్యదర్శి పద్మలత ప్రమాణం చేయించారు. తర్వాత బార్ కౌన్సిల్ వారికి సర్టిఫికెట్లు ఇచ్చింది. బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎన్ ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. నమ్మి వచ్చిన కక్షిదారుడికి న్యాయం జరిగేలా చేయాలని సూచించారు. నిత్యం అధ్యయనం చేస్తుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు.

బెయిల్ కోరుతూ పిన్నెల్లి పిటిషన్లు

ప్రజాశక్తి-అమరావతి

పోలింగ్ రోజున, ఆ తర్వాత రోజున తనపై రెంటచింతల, కారంపూడి పోలీసులు పెట్టిన రెండు కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని వైసిపికి చెందిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్లు వేశారు. వీటిని జస్టిస్ విఆర్ కృపాసాగర్ సోమవారం విచారణ చేయనున్నారు. పోలింగ్ రోజున పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం చేసి, అడ్డువచ్చిన టిడిపి ఏజెంట్ శేషగిరిరావుపై దాడి చేశారని రెంటచింతల పిఎస్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత రోజు కారంపూడిలో సిఐ నారాయణస్వామిపై దాడి చేసి గాయపరిచారని కూడా మరో కేసు నమోదైంది. రెండూ హత్యాయత్నం కేసులే. ఈ కేసులో నిందితుడైన పిటిషనర్ నెల్లూరు జైల్లో ఉన్నారు. ఈ కేసుల్లో బెయిల్ ఇచ్చేందుకు గురజాల కోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టును ఆశ్రయించారు. గత 37 రోజులుగా జైల్లో ఉన్నానని, షరతులు విధిస్తూ బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

శ్రీసిటీ తరహాలో ఇండస్ట్రియల్ జోన్లు : మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా శ్రీసిటీ తరహాలో ఇండస్ట్రియల్ జోన్లను తయారు చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి టిజి భరత్ పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంగళగిరి ఎపిఐఐసి కార్యాలయంలో శనివారం పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్, కమిషనరు శ్రీధర్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల్లో పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని, పార్కు స్థలాలు నగరాల్లో కలిసిపోయి ఉంటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఆక్రమణలకు గురికాకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తుండాలని అధికారులకు మంత్రి సూచించారు. చంద్రబాబు సిఎం అయ్యాక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారన్నారు. త్వరలో ఇండస్ట్రియల్ జోన్లను సందర్శిస్తానన్నారు.

విశాఖ ఉక్కుకు ట్యాక్స్ హాలిడే ప్రకటించాలి

- స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే 'ట్యాక్స్ హాలిడే' ప్రకటించాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 1269వ రోజుకు చేరాయి. దీక్షలో స్టీల్ సిఐటియు నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపడం కోసం స్టీల్ మంత్రి ఆధ్వర్యాన ఎన్ఎండిసితో మాట్లాడి ఐరన్ ఓర్, కోల్ ఇండియాతో మాట్లాడి బొగ్గు సరఫరాకు అంతరాయం లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. రూ.3100 కోట్లు తక్షణ సాయం కోసం 'లెటర్ ఆఫ్ కరస్పాండెంట్' ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో విశాఖ స్టీల్ వినియోగించేలా కృషి చేయాలని కోరారు. స్టీల్ సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ.. కార్మికుల జీతభత్యాలను స్థానిక యాజమాన్యం ఆఖరి ప్రాధాన్యతగా తీసుకోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ వైఖరిని యాజమాన్యం మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. దీక్షా శిబిరంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్, నాయకులు నీలకంఠం, దేముడునాయుడు, పాల్గొన్నారు.

సిఎం దృష్టికి కార్మిక, ఉద్యోగుల సమస్యలు

చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి సిఐటియు విజ్ఞప్తి చేసింది. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో శనివారం సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, కార్యదర్శులు కె ధనలక్ష్మి, కె ఉమామహేశ్వరరావు, ముజఫర్ అహ్మద్, ఆర్‌వి నరసింహారావు, దయా రమాదేవితో కూడిన బృందం సభ్యులు.. సిఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. టిడిపి కూటమి అధికారం చేపట్టాక కింది స్థాయి ప్రజా ప్రతినిధులు, చిరుద్యోగులను వేధించడం, తొలగించడం, బలవంతంగా రాజీనామాలు చేయించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన పథకం, విఒఎ, ఆశా, ఆర్‌పి, ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యుత్ కాంట్రాక్టు, మున్సిపల్ అవుట్‌సోర్సింగ్‌లపై చర్యలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. రవాణా కార్మికుల వాహనాలపై అదనపు పన్నులు, జరిమానాలు ఆపాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో మినిట్స్ ద్వారా ఒప్పందాలు జరిగిన అంగన్‌వాడీ, సమగ్రశిక్షా, మున్సిపల్, ఆశా తదితర రంగాల్లో ఒప్పందాలు ప్రకారం జిఓలు జారీ చేసి అమలు చేయాలని, వేతనాలు పెంచాలని సిఎంను నేతలు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ రంగ కాంట్రాక్టు కార్మికులకు తెలంగాణ మాదిరి డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను విద్యుత్ శాఖలో విలీనం చేసి వేతనాలు పెంచాలని కోరారు. గత 25 ఏళ్లుగా పనిచేస్తున్న ఎన్ఎంఆర్, డైలీవేజ్, కంటింజెంట్, టైమ్‌స్కేల్ కేడర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతన చట్టం కింద నమోదైన 70 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలు వెంటనే సవరించాలని, బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు, లేబర్ వెల్ఫేర్ బోర్డులను పునరుద్ధరించాలని కోరారు. బిల్డింగ్ సెస్‌ను కార్మికులకే ఉపయోగించాలని ముఖ్యమంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయించాలని, స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సిఐటియు నేతలు విజ్ఞప్తి చేశారు. ఇఎస్ఐ, ఇపిఎఫ్ ప్రాంతీయ బోర్డులను పునర్ వ్యవస్థీకరించాలని, అందులో సిఐటియు ప్రతినిధులను కూడా చేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

100 రోజుల్లో వ్యవస్థలను గాడిన పెడతాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వంలో దెబ్బతిన్న వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను సుమారు రెండున్నర గంటల పాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో కలిసి స్వయంగా ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైసిపి హయాంలో జరిగిన రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే తమకు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని, రికార్డులు కూడా తారుమారు చేశారని అన్నారు. రెవెన్యూశాఖను ఎంత దారుణంగా నిర్వీర్యం చేశారో మదనపల్లి ఘటనే ఉదహరణ అని అన్నారు. భూముల రీ సర్వే అస్తవ్యస్తంగా జరగటం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వివరించారు. రెవెన్యూ సమస్యలకు కారణమై, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు ఉంటాయని చెప్పారు. ఉద్యోగులు కూడా సమస్యలతో పెద్ద ఎత్తున వస్తున్నాయని చెప్పారు. కార్యకర్తల సమస్యలు, ప్రజాసమస్యలు, ఉద్యోగ సమస్యలను విడివిడిగా పరిష్కరిస్తామన్నారు. ప్రజలు అమరావతికి రాకుండా జిల్లాల వారీగా మంత్రులు, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు వినతులు తీసుకునేలా యంత్రాంగం రూపొందిస్తున్నామని చెప్పారు.

రాజధాని, అన్న క్యాంటీన్లకు విరాళాలు

అమరావతి రాజధాని నిర్మాణానికి, అన్న క్యాంటీన్ల నిర్వహణకు పలువురు చంద్రబాబుకు విరాళాలు అందించారు. కంకిపాడుకు చెందిన రైతు ఎన్ ప్రభాకర్‌రావు రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన వృద్ధురాలు జివి మాణిక్యమ్మ రెండు బంగారు గాజులను, రాజధానికి విరాళంగా అందించారు. భగవద్గీత గ్రూపు తరపున నిర్మల అనే వృద్ధురాలు రూ.3.42 లక్షల విరాళంగా అందించారు. చిత్తూరుకు చెందిన వల్లేరు వెంకటేష్ నాయుడు రూ.1లక్ష, చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వికలాంగుడు జీవన్‌కుమార్ రూ.25 వేలు రాజధానికి అందించారు. అయ్యప్పనగర్‌కు చెందిన పర్చూరి రాజబాబయ్య, కమల కుమారి అన్నక్యాంటీన్ నిర్వహణకు రూ.2 లక్షలు విరాళంగా అందించారు.

సంరక్షణ బాధ్యత మాదే..

కుటుంబాన్ని కోల్పోయిన బాలిక ప్రసన్నకు సిఎం హామీ

నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో మిద్దెకూలి కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రసన్నకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. చిన్నవంగలి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున మిద్దెకూలి నలుగురు మృతిచెందిన ఘటనపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథగా మిగిలిన ఘటనపై సమాచారం తెప్పించుకున్నారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలిక సంరక్షణ బాధ్యత మాదేనంటూ.. ప్రభుత్వం తరపున రూ.10 లక్షలు సాయం ప్రకటించారు. ప్రసన్నను చూసుకుంటున్న ఆమె నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మకు కూడా రూ.2 లక్షల సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టరును ఆదేశించారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని వెల్లడించారు.

రాజధాని అభివృద్ధికి కార్యాచరణ అవసరం

- హద్దులతో గెజిట్ విడుదల చేయాలి : అమరావతి ఐకాస

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అభివృద్ధికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను విడుదల చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అమరావతి రైతుల ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు మాదల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరులో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గతంలో చేసిన కొన్ని పొరపాట్ల వల్ల గత ఐదేళ్లలో ఎన్నో కష్టాలు, నష్టాలు అనుభవించామన్నారు. రాజధాని అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉండటంపై కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమరావతికి గెజిట్ జారీ చేయాలని, ఇందుకు హద్దులు రూపొందించాలని కోరారు. ఇందుకు వెంటనే పోస్టల్ అడ్రస్‌కు పిన్ కోడ్, ఎస్‌టిడి, ఐఎస్‌డి కోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2019 నుంచి 2024 వరకు అమరావతి అభివృద్ధిని వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి పనులు పునరుద్ధరించడంపై హర్షం వ్యక్తం చేశారు. సిఆర్‌డిఎ చట్టం ప్రకారం రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం సిఆర్‌డిఎ చట్టంలో మరికొన్ని సవరణలు చేయాలని, రాజధాని ఉద్యమ సమయంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ముఖ్యమంత్రికి పలు ప్రజాసంఘాలు వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పలు సంఘాలు కోరాయి. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు కలిసి శనివారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ విధానం అమలు చేయాలని జెఎసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు కోరారు. ఆశావర్కర్స్‌కు వేతనాలు పెంచాలని, 2024 ఫిబ్రవరి 9వ తేదీన తమ యూనియన్‌తో ప్రభుత్వం జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జివోలు, సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మీ కోరారు. ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఉద్యోగభద్రత కల్పించి కనీసం వేతనం రూ.20వేలు అమలు చేయాలని ఎపి గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ గౌరవాధ్యక్షులు కె.ఉమామహేశ్వరరావు కోరారు.

వివోఎల ఉపాధికి భద్రత కల్పించాలని ఎపి వెలుగు విఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి వినతిపత్రం అందించారు. నిబంధనలకు విరుద్ధంగా విఓఎల అక్రమ తొలగింపులకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వీస్ రూల్స్ నిబంధనలకు విరుద్ధంగా విఆర్‌ఎలతో రాత్రి సమయాల్లో డ్యూటీలు వేయించే పద్ధతిని వెంటనే విరమించాలని, అర్హులైన వారికి ప్రమోషన్ కల్పించాలని, తెలంగాణలో అమలవుతున్న విధంగా పే స్కేలు అమలు చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం కోరింది. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, మెనూ ఛార్జీలు రూ.20 చొప్పున ఇవ్వాలని, తొలగింపులు, వేధింపులు ఆపాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి కోరారు. మున్సిపల్ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా బకాయి, హెల్త్ అలవెన్స్, జీతాలు, వెయ్యి రూపాయల కానుక, 17 రోజుల సమ్మెకాలం జీతం చెల్లింపు, పారిశుధ్య కార్మికులతోపాటు ఇంజనీరింగ్ కార్మికులకు సమానంగా జీతాలు చెల్లించాలని, విశాఖనగరాల్లో జివో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజ్ఞప్తిచేసింది. నిబంధనలకు వ్యతిరేకంగా మెప్మా ఆర్‌పిల మొబైల్ లాగిన్స్ నిలుపుదల చేసి ఆర్‌పిలను అక్రమంగా తొలగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, వేధింపులు, తొలగింపులు ఆపాలని, కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, గ్రేడింగ్ విధానం రద్దు చేసి రూ.10 వేల వేతనం చెల్లించాలని ఎపి మెప్మాఆర్‌పి (పట్టణ రిసోర్స్‌పర్సన్) ఉద్యోగుల సంఘం సిఎంను కోరింది. వైసిపి ప్రభుత్వం తెచ్చిన కౌలు రైతుల చట్టాన్ని రద్దు చేసి 2011 భూ అధికృత రైతుల చట్టాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు, నాయకులు, రంగారావు, వి రాజబాబు, ఎం రామాంజనేయులు, బి శ్రీనివాసరావు, జి లక్ష్మీపతి వినతిపత్రం అందించారు.

గిరిజన ప్రాంతాల్లో పనిచేసే 2361 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎపి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

ఎన్‌హెచ్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి : ఎవి నాగేశ్వరరావు

నేషనల్ హెల్త్ మిషన్‌లో వివిధ క్యాడర్ల కింద అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వారి సేవలు, వయో పరిమితి సడలింపులను ఇవ్వడంతోపాటు రెగ్యులరైజ్ చేయాలని ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు యాక్షన్‌కమిటీ ప్రతినిధులు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు.

కూతురి వెంటపడొద్దన్నందుకు దాడి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

తన కుమార్తెను ప్రేమపేరుతో వేధిస్తున్న యువకుడిని మందలించినందుకు ఆ తండ్రిపై నలుగురు యువకులు కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా మార్కాపురంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... నెహ్రూ బజార్‌కు చెందిన నాలి సత్యనారాయణకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె ఇంటర్ మొదటి సంవత్సరం చదవుతున్నారు. ఆమె కళాశాలకు వెళుతున్న సమయంలో ఓ యువకుడు ప్రేమ పేరుతో వేధించేవాడు. ఈ విషయాన్ని తన తండ్రికి ఆమె చెప్పారు. దీంతో ఆయన యువకుడిని మందలించాడు. తన కుమార్తె వెంట పడవద్దని హెచ్చరించాడు. దీంతో అతడు తన స్నేహితులతో కలిసి సత్యనారాయణ షాపు వద్దకు వెళ్లి గొడవకు దిగాడు. తమ వెంట తెచ్చుకున్న కత్తులతో దాడి చేశారు. సత్యనారాయణ కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి రావడంతో యువకులు పరారయ్యారు. మార్కాపురం ప్రభుత్వాస్పత్రిలో సత్యనారాయణ చికిత్స పొందుతున్నారు.

నాట్య శాస్త్ర అవార్డుతో యామినిని సత్కరిస్తున్న బెంగుళూరు శాంభవి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అకాడమీ (ఫైల్)

దేశఖ్యాతిని చాటిన యామినీ కృష్ణమూర్తి

- ఐదేళ్ల వయసులోనే భరత నాట్యంలో శిక్షణ

ప్రజాశక్తి - హైదరాబాద్, అమరావతి బ్యూరో

భరత నాట్యం, కూచిపూడి నత్యంతో భారతదేశఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేసిన యామినీ కృష్ణమూర్తి ఓ కళాత్మక మేధావి. ఆమె కళారంగానికి చేసిన సేవలను పలువురు ప్రముఖులు మననం చేసుకున్నారు. 1940లో జన్మించిన ఆమె ఐదేళ్ల వయసులోనే కళాక్షేత్ర వ్యవస్థాపకురాలు రుక్మిణీ అరుండేల్ వద్ద చెన్నైలో తొలుత భరతనాట్యంలో శిక్షణ తీసుకున్నారు. పట్టుదలతో నాట్యం నేర్చుకుని 1956లో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చారు. అనంతరం కాంచీపురం ఎల్లప్ప పిళ్లై, తంజావూరు కిట్టప్పపిళ్లైల వద్ద మెరుగులు దిద్దుకున్నారు. ఆ తర్వాత మద్రాసులో వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి దగ్గర కూచిపూడి నేర్చుకున్నారు. కూచిపూడిలో చింతా కృష్ణ మూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మల వద్ద శిష్యరికం చేశారు. ఎడతెగని నాట్య తృష్ణతో గురుపంకజ్ చరణ్ దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీలోనూ శిక్షణ పొందారు. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. 'ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్' పేరుతో పుస్తకం కూడా రచించారు.

గవర్నరు, సిఎం సంతాపం

నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి పట్ల రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వేర్వేరుగా సంతాపం ప్రకటించారు. ఆమె మృతి నృత్య రంగానికి తీరని లోటు అని గవర్నరు నజీర్ పేర్కొన్నారు. ఆమె తుదిశ్వాస విడిచారని తెలిసి తీవ్రమైన ఆవేదన చెందానని సిఎం చంద్రబాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన నర్తకిగా పనిచేశారని పేర్కొన్నారు. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాల్లో ఆమె నిష్ణాతురాలని తెలిపారు. కూచిపూడి నృత్యానికి దేశవిదేశాల్లో ఎనలేని పేరు తెచ్చిపెట్టింది యామినీ అని వెల్లడించారు. ఆమె లేని లోటు నృత్య కళారంగంలో ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ఎనలేని ప్రతిభ చూపి అత్యున్నత స్థాయికి ఎదిగారని వైఎస్ జగన్ తెలిపారు. ఆమె మృతి శాస్త్రీయ నృత్య రంగంలో తీరని లోటు అని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

భట్టిప్రోలులో హైడ్రామా

- టిడిపి, వైసిపి నాయకుల మాటల యుద్ధాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు(బాపట్ల జిల్లా)

టిడిపి, వైసిపి నాయకుల మాటల యుద్ధాలతో బాపట్ల జిల్లా భట్టిప్రోలులో శనివారం హైడ్రామా నడిచింది. కోడిపందాలు, పేకాట లాంటి జూదాలు ఆడిస్తూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అక్రమ సంపాదన చేస్తున్నారని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు నిరూపించాలని సాయిబాబా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రథం సెంటర్‌కు వస్తానని, తన అవినీతిని నిరూపించేందుకు తానే స్వయంగా చర్చ వేదిక సిద్ధం చేస్తానని, తన అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. మీ అవినీతి అక్రమాలు నిరూపించేందుకు సాక్ష్యాలతో సిద్ధంగా ఉన్నానని, మీరు ఏర్పాటు చేసే చర్చా వేదిక వద్దకు తాను వచ్చి అక్రమాలు నిరూపిస్తానని అశోక్ బాబు ప్రకటించారు. ఇరు నాయకుల సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఎలాంటి ఉద్రిక్తతలూ చేటుచేసుకోకుండా రేపల్లె డిఎస్‌పి మురళీకష్ణ భట్టిప్రోలుకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి చర్చా వేదిక ఏర్పాటు చేయడానికి వీలులేదని, 30 యాక్టు అమలులో ఉందని డిఎస్‌పి ప్రకటించారు. తన కార్యాలయంలో ఉన్న సాయిబాబాను పోలీసులు నిర్బంధించి తన ఇంటికి తీసుకుళ్లేందుకు ప్రయత్నించడంతో ఇందుకు ఆయన నిరాకరించారు. దీంతో పోలీసులు బలవంతంగా జీపులో ఎక్కించి ఇంటికి తరలించారు. సాయంత్రం నాలుగుగంటల వరకు గృహ నిర్బంధంలో ఉంచారు. అనంతరం సాయిబాబా తన కార్యాలయానికి వెళ్లేందుకు సిద్ధపడగా పోలీసులు అడ్డుకున్నారు. ఇంటి నుండి బయటకు రావడానికి వీలులేదని చుట్టుముట్టారు. సాయిబాబా, మరి కొంతమంది టిడిపి నాయకులు అక్కడకు చేరుకొని తాము ఎలాంటి అల్లర్లు చేపట్టబోమని, కార్యాలయంలోకి వెళ్లి కూర్చునేందుకు అనుమతి ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో సుమారు అరగంటకుపైగా పోలీసులు, టిడిపి నాయకులు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎట్టకేలకు పోలీసులు టిడిపి కార్యాలయానికి వెళ్లడానికి అనుమతించారు. సాయిబాబా కార్యాలయం వద్ద పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లిలో అశోక్ బాబును కూడా పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

బోడశకుర్రు పల్లిపాలెంలో వరద నీటిలో బాలికతో మాట్లాడుతున్న రమాదేవి తదితరులు

బాధితులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

తుపాను షెల్టర్ భవనం, కుమ్మరి కాలువ వద్ద రెండు స్లూయిజ్‌లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారం రోజులుగా నీటి ముంపులోనే ఉండడంతో ఈ గ్రామంలోని ఇళ్లు పాక్షికంగా దెబ్బతి న్నాయని, కొన్ని కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని, బాధితులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముంపు బాధితులకు అందజేస్తానన్న రూ.3 వేల నష్టపరిహారం అందించలేదని, కేవలం బియ్యం, నూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ఇచ్చి సరిపెట్టారని తెలిపారు. వేట నిషేధ సమయంలో ప్రతి మత్స్యకార కుటుంబానికీ అందజేసే మత్స్యకార భృతి ఈ గ్రామస్తులకు అందలేదని, వెంటనే దీనిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంధ్ర మల్యాద్రి, జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

వయనాడ్ బాధితులకు అండ

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

విజయవాడ బీసెంట్ రోడ్డులో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి-యంత్రాంగం

కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి విలయం సృష్టించిన ఘటనలో బాధిత కుటుంబాలకు సంఘీభావం, సహాయక చర్యలకు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. వరదలతో ప్రతి ఒక్కరూ అనేక విధాలుగా నష్టపోయారని, వారిని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఆదుకోడానికి ముందుకు రావాలని కోరారు.

విజయనగరంలోని తోటపాలెం, ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రాంతాల్లో విరాళాలు వసూలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. వయనాడ్‌లో జరిగిన విపత్తు కారణంగా 300 మంది మరణించారని, వందలాది మంది క్షతగాత్రులై ఆస్పత్రి పాలయ్యారని తెలిపారు. జాతీయ పరిశోధనా సంస్థకు కూడా అందని విధంగా నష్టం జరిగిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వయనాడ్‌లో వరదలు కారణంగా మరణించిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, బలిజిపేట, సాలూరులో దుకాణదారులు, ప్రజలు స్పందించి విరాళాలు అందించారు.

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ బీసెంట్ రోడ్డు, పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి చెక్‌పోస్ట్ సెంటర్ వరకు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు, పెనమలూరు మండలం తాడిగడపలో విరాళాలు వసూలు చేశారు. సిపిఎం విజయవాడ రూరల్ మండలం నున్న శాఖ కార్యదర్శి జి.వెంకటరెడ్డి, పి.వెంకటరెడ్డి, డాక్టర్ బి.శివరామ్ రూ.5 వేల చొప్పున, ఢిల్లీ వెంకటేశ్వరరావు రూ.2,500, జి.వి.రంగారెడ్డి రూ.500, పార్టీ అభిమాని అన్నే గంగాధర్ రావు 2,500 విరాళంగా అందించారు. మొత్తం రూ.20 వేలను విరాళంగా ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు, పెనుగొండ, ఉండి, భీమవరం, ఆచంటలో విరాళాలు సేకరించారు. ఏలూరు జిల్లా నూజివీడు, నిడమర్రు మండలాల్లో విరాళాలు సేకరించారు. బాధిత కుటుంబాలకు భరోసాగా సిపిఎం చేపట్టిన విరాళాల సేకరణలో పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విరాళాలు అందజేశారు. నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్, స్టోన్ హౌస్‌పేటలో విరాళాలు సేకరించారు. దాతలకు సిపిఎం నేతలు ధన్యవాదాలు తెలిపారు.

దళిత బాలుడిపై అగ్రవర్ణ దాష్టీకం

- స్తంభానికి కట్టేసి దాడి
- ప్రేమించినందుకు చిత్రహింసలు

స్తంభం వద్ద గాయాలతో పడి ఉన్న దళిత బాలుడు

ప్రజాశక్తి- సామర్లకోట (కాకినాడ జిల్లా)

ప్రేమించినందుకు దళిత బాలుడిపై అగ్రవర్ణానికి చెందిన వారు దాష్టీకానికి పాల్పడ్డారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి దారుణంగా కొట్టి చిత్రహింసలకు గురి చేశారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో శనివారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం... పెదబ్రహ్మదేవంలోని అగ్రవర్ణానికి చెందిన ఒక బాలిక, అదే గ్రామానికి చెందిన ఎస్‌సి సామాజిక తరగతి బాలుడు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా, బాలుడు పదో తరగతి ఫెయిలయ్యాడు. ఈ నెల ఒకటో తేదీ సాయంత్రం ఆ బాలిక కాలేజీ అయిపోయిన తర్వాత బాలుడితో కలిసి బయటకు వెళ్లింది. రాత్రి చాలా పొద్దుపోవడంతో ఆ సమయంలో ఇంటికి వెళ్తే తల్లిదండ్రులు ఏమైనా అంటారని భయపడింది. దీంతో, బాలికను బాలుడు తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. రెండో తేదీ సాయంత్రం ఆ బాలికను ఒప్పించి ఆమె ఇంటి వద్ద దింపాడు. బాలికను ఆమె తల్లిదండ్రు లు హింసిస్తున్నట్లు స్నేహితుల ద్వారా తెలుసుకున్నాడు. శనివారం ఆమె ఇంటికి వెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు, బంధువులు ఆగ్రహంతో ఆ బాలుడిని విద్యుత్ స్తంభానికి తాళ్లతో కట్టేసి చిత్రహింసలకు గురిచేశారు. అడ్డు కున్న బాలుడి బంధువులనూ కొట్టి గాయపర్చారు. ఈ విషయం తెలుసుకున్న సామర్లకోట పోలీసులు తీవ్రంగా గాయపడిన బాలుడిని విడిపించి కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటన నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

పోలీస్ పికెటింగ్ ఏర్పాటు

ఈ ఘటన నేపథ్యంలో పెదబ్రహ్మదేవంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా 15 మంది పోలీసు సిబ్బందితో పికెట్ ఏర్పాటు చేసినట్లు సిఐ ఆర్.అంకబాబు తెలిపారు. బాలుడిపై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టాలని దళిత సంఘాలు ఫిర్యాదు చేశాయని చెప్పారు. తన కుమార్తెను మాయమాటలతో వశపర్చుకున్న బాలుడిపై పోక్సో చట్టం కింద కేసు పెట్టాలని బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు అయినందున డిఎస్‌పి విచారణ చేయాల్సి ఉందని, విచారణ అనంతరం కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

ముందస్తు బెయిల్‌కు వైసిపి నేతల దరఖాస్తు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో రికార్డుల దగ్ధం కేసులో వైసిపి నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు. ఎఫ్ఐఆర్‌లను సేకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు, రికార్డుల దగ్ధం కేసులో ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఉన్న రైస్‌మిల్ యజమాని మాధవరెడ్డి, మరో బినామి రామకృష్ణారెడ్డి, బాబ్జాన్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతిపై మదనపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నాన్ బెయిలబుల్ కింద ఏడు కేసులు నమోదు అయ్యాయి. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

టిటిడి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా శ్రీధర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య భద్రతాధికారిగా 2017 ఐపిఎస్ బ్యాచ్ ఎస్.శ్రీధర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ భద్రతాధికారిగా (సివిఎస్ఒ) పనిచేస్తున్న నరసింహకిషోర్‌ను విశాఖపట్నం లూప్‌లైన్‌కు బదిలీ చేసింది. టిటిడి సివిఎస్ఒగా రానున్న శ్రీధర్.. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా పనిచేశారు.

'శ్రీశైలం'కు కొనసాగుతున్న వరద

పది గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయం పది గేట్లను 20 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుంచి 2,63,532 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 1,67,556 క్యూసెక్కులతో కలిపి 4,33,088 క్యూసెక్కులు జలాశయానికి చేరుతున్నాయి. అదే సమయానికి పది గేట్ల ద్వారా 4,01,560 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 885 అడుగులకు గాను 882.50 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలకు గాను 202.0439 టిఎంసిలుగా నమోదయింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి మల్యాల కెసిసికి 500, పోతిరెడ్డిపాడుకు 25,000, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్‌ఇరిగేషన్ 2108 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్తు కేంద్రాలు యథావిధిగా విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయి. 5,24,228 క్యూసెక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

నీటిలోనే సెక్రటేరియట్, హైకోర్టు భవనాలు

- అమరావతిలో భవన నిర్మాణాలను రెండోరోజూ పరిశీలించిన మద్రాస్ ఐఐటి నిపుణుల బృందం

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు)

రాజధాని అమరావతిలో ఐదేళ్లుగా ఎండకు ఎండి వానకు తడిచిన పలు నిర్మాణాలను మద్రాస్ ఐఐటి నిపుణుల బృందం రెండవ రోజు శనివారం పరిశీలించింది. నేలపాడు సమీపంలోని శాశ్వత సెక్రటేరియట్, హైకోర్టు భవన నిర్మాణాల పునాదులను నిపుణుల బృందం నిశితంగా పరిశీలన చేసింది. 2014 - 19 మధ్య టిడిపి పాలనలో తాత్కాలిక సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలు జరిగాయి .2017 నుంచి తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ, 2019 నుంచి తాత్కాలిక హైకోర్టు కార్యకలాపాలు మొదలయ్యాయి. మరోవైపు ప్రభుత్వం శాశ్వత సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టింది. వాటి నిర్మాణాలు పునాది దశలో ఉండగా టిడిపి అధికారం కోల్పోయి వైసిపి రాష్ట్ర అధికార పగ్గాలు చేపట్టింది. గత ఐదేళ్ల వైసిపి పాలనలో నిర్మాణాల ఊసే లేకుండా పోవడంతో శాశ్వత సెక్రటేరియట్, హైకోర్టు భవన నిర్మాణాలకు సంబంధించిన పునాదులలోకి పెద్ద ఎత్తున నీరుచేరి చెరువులను తలపిస్తున్నాయి. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో ప్రభుత్వ సూచనల మేరకు మద్రాస్, హైదరాబాద్ ఐఐటి నిపుణుల బందాలు ఎస్‌డిఆర్ఎఫ్ సాయంతో పడవలలో పునాదుల వద్దకు చేరుకొని ప్రస్తుత పరిస్థితిని సమీక్షించాయి. నీటిలో నానుతున్న హైకోర్టు, సెక్రటేరియట్ టవర్స్‌కు సంబంధించిన పునాదులు, తుప్పుపట్టిన ఇనుప చువ్వలను పరిశీలించాయి. వాటిని పూర్తిగా తొలగించాలా.. లేక ఏ మేరకు వినియోగించే వీలుంటుందన్న విషయాన్ని అధ్యయనం చేయాలని నిపుణులు బృందం పేర్కొంది. కట్టడాల పటిష్టత ఇతర అంశాలపై రెండు నిపుణుల బందాలు వేర్వేరుగా అధ్యయనం జరిపి ప్రభుత్వం, సిఆర్‌డిఎకు నివేదిక అందజేస్తాయి. ఎప్పటిలోగా నివేదిక అందజేస్తాయనే దానిపై అధికారులు వివరాలు వెల్లడించలేదు.

నీటిలో మునిగిన శాశ్వత సెక్రటేరియట్ పునాదులను పరిశీలించేందుకు పడవలో వెళ్తున్న ఐఐటి నిపుణుల బృందాలు

సిటీ స్కాన్‌ను పరిశీలిసున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

పేదలకు ఆరోగ్య బీమా

- ఎన్నికల హామీని నిలబెట్టుకుంటాం : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో పేద ప్రజలకు రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగిస్తామని, దీనిపై ఎవ్వరూ అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గరిష్టంగా రూ.25 లక్షల వరకు ఆరోగ్యబీమా సదుపాయం లభించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు సంబంధించి విధి విధానాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ స్థానంలో ఆరోగ్య బీమా పథకం అమలు వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని, దీనిని మొదటి స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోగులు ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకంతో వస్తున్నారని, వారి ఆశలకు తగ్గట్టుగా పని చేయాలని వైద్యులకు సూచించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వచ్చే రెండేళ్లలో ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి మంచి పేరుందని, ఆ పేరును నిలబెట్టే విధంగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని సూచించారు. వైద్యులు బాధ్యతాయుతంగా పని చేయాలనీ కోరారు.

పర్యావరణ శాఖ వద్దకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు

- అనుమతుల కోసం ప్రతిపాదన
- జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎగువ సీలేరు వద్ద 1350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు అవసరమైన అనుమతుల కోసం కేంద్ర అటవీ పర్యావరణ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు వెల్లడించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిపుణుల కమిటీ నుంచి ఈ ప్రతిపాదనలు వెళ్లాయని చెప్పారు. రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను అందుకోవడంలో ఈ ప్రాజెక్టు కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై జెన్‌కో అధికారులతో వర్చువల్‌గా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన అమలు చేసేందుకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను చక్రధర్‌బాబు ఆదేశించారు. ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,380 కోట్లుగా అంచనా వేసినట్లు తెలిపారు. పీక్ అవర్స్‌లో ప్రతిరోజూ 10 మిలియన్ యూనిట్లు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు దేశంలోనే అత్యుత్తమ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిపేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు చుట్టుపక్కల గ్రామాల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలకు సంబంధించి వివిధ చర్యలు, ప్రాజెక్టు నిర్వహణ, నిర్మాణ సమయంలో పర్యావరణ నిర్వహణ ప్రణాళికల కోసం కేటాయించిన బడ్జెట్ వివరాలు, పర్యావరణ అధ్యయనాలు, అటవీభూమి క్లియరెన్స్ వంటి అంశాలపై నిపుణుల కమిటీ అంచనా వేసిందన్నారు.

2030 నాటికి కేంద్ర ప్రభుత్వం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించేలా, 2070 నాటికి సున్నా ఉద్గారాలను సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ సంస్థలు సౌర, పవన వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నిర్దిష్ట టైం బ్లాక్‌లలో మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే కొనుగోలు అడ్డంకిని సరిచేయొచ్చని చెప్పారు. ఈ సమావేశంలో జెన్‌కో హైడల్ డైరెక్టరు ఎం సుజయకుమార్, చీఫ్ ఇంజినీర్లు వై కోటేశ్వరరావు, జిఎం వాసుదేవరావు, ఎస్ఇలు పి రవీంద్రారెడ్డి, ఎల్ స్వామి నాయుడు, బి చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల పరిశ్రమలో క్లోరిన్ లీకేజీ

- కార్మికులకు అస్వస్థత

ప్రజాశక్తి -ఎస్ రాయవరం (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం లోని ధర్మవరం కోస్టల్ గోల్డ్ రొయ్యల పరిశ్రమలో క్లోరిన్ లీకై మహిళా కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. కోస్టల్ గోల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ రొయ్యల పరిశ్రమలోని ఒక బ్లాకులో క్లోరిన్ టిన్ కింద పడింది. టిన్ లీకవ్వడంతో బ్లాకులో క్లోరిన్ వాయువు వ్యాప్తి చెంది అక్కడ పనిచేస్తున్న మహిళా కార్మికులు అస్వస్థతకు లోనైనట్లు కార్మికుల బంధువులు తెలిపారు. బ్లాకు ఇన్‌ఛార్జ్ తక్షణమే స్పందించి ట్యాంకు లీకేజీ నివారించడంతో పెనుప్రమాదం తప్పింద న్నారు. బాధితులను కంపెనీ బస్సులో ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో యలమంచిలిలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. కొంత మందికి ప్రమాదం లేదని నిర్ధారణ కావడంతో వారిని వెంటనే విధుల్లోకి తీసుకున్నట్లు తెలిసింది. స్థానిక ఎస్ఐ విభీషణరావు ఘటనాస్థలిని సందర్శించి బాధితులతో మాట్లాడారు. ప్రమాదవార్త తెలిసి విషయ సేకరణకు వెళ్లిన విలేకర్లను గేటు వద్దనే యాజమాన్యం నిలిపివేసింది. అంతా బాగుందని సెక్యూరిటీ ఫోన్ ద్వారా ఫ్యాక్టరీ మేనేజర్ హరి చెబుతున్నారు. ఎవరినీ రానీయకుండా ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చూడడం పలు అనుమానాలకు దారితీస్తోంది.

అనంతలో జూనియర్ గర్ల్స్ జాతీయ ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జూనియర్ గర్ల్స్ జాతీయ స్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ 2024-25 టయర్-1 పోటీలు శనివారం అనంతపురంలో ప్రారంభమయ్యాయి. నగరంలోని పంగల్ రోడ్డు వద్దనున్న ఆర్‌డిటి స్టేడియంలో మూడువ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. తొలి మ్యాచ్ బీహార్, జార్ఖండ్ మధ్య జరిగింది. జార్ఖండ్ జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ జట్లు తలపడగా ఆంధ్రప్రదేశ్ జట్టు గెలుపొందింది. పోటీలను కలెక్టర్ వి.వినోద్‌కుమార్, ఆర్‌డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూ ఫెర్రర్‌లు ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను అనంతపురంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.

బహిరంగ ప్రకటన

అర్థ్‌వెద స్టార్ ఫండ్

ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయబడుచున్నది ఏమనగా, శ్రీ చేబ్రోలు నాగమల్లేశ్వర శ్రీనివాస్ మరియు శ్రీమతి కిరణ్మయి చేబ్రోలు హెచ్, అర్థ్‌వెద స్టార్ (గుంటూరు) రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్స్, ఎవరైతే నల్లపాడు గ్రామం, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.లో గల సర్వే నం.లు 272 మరియు 273లలో 8,179చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్ భాగంపై "లక్ష్మి టవర్స్" పేరు గల ప్రాజెక్టును అభివృద్ధిచేస్తున్నారు, వీరు ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించబడినారు. పై పేరుగల వ్యక్తులు అర్థ్‌వేద స్టార్ ఫండ్ నుండి ఫైనాన్స్ మరియు ఫండ్స్ పొంది డిఫాల్టిచెందారు మరియు ప్రస్తుతం అబ్స్కాండింగ్.

ఇది తదుపరిగా మీకు తెలియజేయబడుచున్నది ఏమనగా, అర్థ్‌వెద స్టార్ ఫండ్ "లక్ష్మి టవర్స్" పేరున పూర్తిగా పై సదరు ప్రాజెక్ట్ పై ప్రక్రియ కొనసాగింపులో మరియు సదరు ప్రాజెక్ట్‌లో మా పెట్టుబడి పై రికవర్‌చేయుటకు అమ్మకం జరుపుతుంది.

దయచేసి గమనించండి అర్థ్‌వెద స్టార్ ఫండ్ వెంటనే డిఫాల్టింగ్ డెవలపర్ ద్వారా అమ్మకాలు మరియు/లేదా క్రెడిట్ ఏర్పాట్లుచేసి అక్నాలెడ్జిమెంట్ చేయలేదు.

ఏవేని సందేహాలు కొరకు లేదా సంబంధితులు, దయచేసి సంప్రదించండి మరియు అర్థ్‌వెద స్టార్ ఫండ్‌ను నేరుగా దిగువ ఇవ్వబడిన ఇమెయిల్ ఐడి:investor.relations@arthveda.co.inను చేరవేయవలెను. ఈ విషయంలో అర్థ్‌వెద స్టార్ ఫండ్ అన్ని హక్కులను కలిగియుంది.

IDBI BANK

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

బిఎస్ఆర్ ప్లాజా, మేరిస్ స్టెల్లా కాలేజి దగ్గర, రింగ్ రోడ్, విజయవాడ-520008, ఆం.ప్ర.

పక్షపాతం లేకుండా

Ref No. IDBI/SARFAESI PSN /RO/2024-25/84885143 Dated 15-07-2024

అడ్రసీ నం.1 ("రుణగ్రహీత"): మెసర్స్ సాయి కార్ బోటిక్యూ, డోర్ నం.54-15-11, భారతి నగర్, విజయవాడ, ఆం.ప్ర.-520008.

అడ్రసీ నం.2 ("రుణగ్రహీత, హామీదారు"): శ్రీ సందీప్ చలసాని, జియాన్ బైబిల్ స్కూల్ ఎదురుగా, గునడాలా మెయిన్ రోడ్, విజయవాడ, ఆం.ప్ర.-520008.

మరియు: ప్లాట్ నం.306, నీలగిరి బ్లాక్, ప్రాకృతి విహార్, నారాయణపురం, విజయవాడ, ఆం.ప్ర.-521137.

అడ్రసీ నం.3 ("హామీదారు & తాకట్టుదారు"): శ్రీ వెంకట రామచంద్రా రావు చలసాని, జియాన్ బైబిల్ స్కూల్ ఎదురుగా, గునడాలా మెయిన్ రోడ్, విజయవాడ, ఆం.ప్ర.-520008.

డియర్ సర్స్/మేడం,

సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం మెసర్స్ సాయి కార్ బోటిక్యూ చేత పొందిన ఆర్థిక సహాయం కొరకు హామీగా తాకట్టుపెట్టిన స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన.

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ("ఐడిబిఐ బ్యాంక్") యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ది యాక్ట్) యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: 02.08.2021 న డిమాండ్ నోటీసు జారీచేసి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (ది రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, 31.05.2021 నాటికి రుణాలకు సంబంధించిన బకాయి మొత్తాలకుగాను నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు రూ.27,11,585/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల పదకొండు వేల ఐదు వందల ఎనభై ఐదు మాత్రమే)లను 31.05.2021 నుండి వర్తించు దానిపై తదుపరి వడ్డీతోసహా సదరు నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా మిమ్ములను కోరబడినది.

ఆ విధంగా పై చెప్పిన మొత్తాలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలం చెందియున్నందున, క్రింది సంతకందారు రూల్స్ యొక్క రూల్స్ 8(1)తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, 21.10.2021న ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ కు తాకట్టుపెట్టిన స్థిరాస్తులు ("సదరు స్థిరాస్తులు")ను స్వాధీనంచేసుకున్నారు, సదరు స్థిరాస్తి వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి:

సదరు స్థిరాస్తుల వివరణ: వాల్తూరు, ప.గోదావరి జిల్లా, ఆం.ప్ర. వద్దగల ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, ఎంఐజి-45, ఆర్.ఎస్.నం.311, డోర్ నం.12-143 వద్దగల 533.33చ.అ.ల ప్లింత్ ఏరియా భవనముతోపాటు 240.00చ.గ.లు లేదా 200.66చ.మీ.ల విస్తీర్ణంతో నివాసిత సైటుగా ఏదైతే ల్యాండ్ మరియు భవన నిర్మాణం & ఫార్మింగ్ పార్ట్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు వైపు: ఓపెన్ స్పేస్, పడమర వైపు: 33అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం వైపు: ఎంఐజి ఇంటి నం.46, ఉత్తరం వైపు: ఎంఐజి ఇంటి నం.44, రెండు ప్రస్తుత & భవిష్యత్‌లో దానిపై అన్ని మరియు సింగులర్ నిర్మాణాలు & ఎరెక్షన్స్‌తోసహా.

యజమాని & తాకట్టుదారు పేరు: శ్రీ వెంకట రామచంద్రా రావు చలసాని.

స్వాధీనతా తేది: 21.10.2021.

ఐడిబిఐ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి, రూల్స్ యొక్క రూల్ 8(1) అనుసరించి, దినపత్రికల్లో అనగా., ప్రజాశక్తి మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లలో 23.10.2021న స్వాధీనతా ప్రకటనను ప్రచురించారు.

స్థిరాస్తిని స్వాధీనపరుచుకొన్న దరిమిలా, క్రింది సంతకందారు దానిని విక్రయించదలస్తున్నారు. దాని అనుసరించి, రూల్స్ యొక్క రూల్ 8(5)లో పేర్కొన్న దిగువ పద్ధతుల్లో దేనినైనా అమలుచేయుట ద్వారా ఈ ప్రకటన తేది నుండి 30 రోజుల తరువాత పై పేర్కొన్న స్థిరాస్తిని విక్రయించుటకు రూల్స్ యొక్క రూల్ 8(6) క్రింద మీకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమైనది.:

(ఎ) సెక్యూర్డ్ అసెట్స్‌లో లావాదేవీలు జరుపదలచిన పార్టీలు లేదా అట్టి ఆస్తులను కొనుటలో ఆసక్తి గల ఇతరులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా; లేదా

(బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా; లేదా

(సి) ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా; లేదా

(డి) ప్రైవేట్ ట్రీటి ద్వారా.

అయితే, మీరు 14.07.2024 నాటికి గల మొత్తాలు రూ.40,99,382.98 (రూపాయలు నలభై లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల ఎనభై రెండు మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు 15.07.2024 నుండి చెల్లించు/ రియలైజేషన్ వరకు కాంట్రాక్చువల్ రేట్లతో చక్రవడ్డీతోసహా దానిపై వ్యయాలు, చార్జీలు మరియు తదుపరి వడ్డీతోసహా పూర్తి మొత్తాన్ని చెల్లించి మరియు ఇందు పై సూచించిన పరిమితి సమయంలోగా సదరు స్థిరాస్తులను స్వాధీనంచేసుకోగలరు. ఈ నోటీసు తేదీ నుండి 15 రోజుల్లోగా సదరు తేదీల నుండి వర్తించుతూ పై పేర్కొన్న బకాయి మొత్తాలను దానిపై తదుపరి వడ్డీతోసహా చెల్లించుటలో విఫలం చెందిన యెడల, క్రింది సంతకందారు, ఐడిబిఐ బ్యాంకు యొక్క స్పష్టమైన ఆసక్తితో అవసరైనట్లుగా పై చెప్పిన పద్ధతుల్లో దేనినైనా అమలుచేస్తూ, స్థిరాస్తులను అమ్ముటకు ముందుకుసాగుతారు.

ఈ నోటీసు రూల్స్ యొక్క రూల్ 8(6) యొక్క నియమాలలో మీకు జారీచేయబడినదని దయచేసి గమనించగలరు.

అందినట్లు అక్నాలెడ్జిమెంట్ పంపగలరు.

తేది: 04.08.2024,
ప్రదేశం: విజయవాడ.

మీ విధేయులు,
అధీకృత అధికారి,
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

చెత్త కుప్పలో ప్రభుత్వ రికార్డులు!

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద ప్రభుత్వ శాఖకు సంబంధించిన రికార్డులు చెత్త కుప్ప వద్ద దర్శనమిచ్చాయి. ఈ వీడియో శనివారం సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. ఈ వీడియోను పరిశీలించి సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా పత్రాలు కనిపించలేదు. ఈ కార్యాలయం పరిసరాల్లో ఎక్సైజ్‌శాఖ జిల్లా కార్యాలయం, అరండల్‌పేట పోలీసు స్టేషన్, సబ్ ట్రజరీ, సమీపంలో ఇంకా పలు కార్యాలయాలు ఉన్నాయి.

ఈ రికార్డులు ఏ శాఖకు సంబంధించినవనే అనుమానంపై సిసి కెమెరాలను పరిశీలించగా ఎటువంటి ఆధారాలూ కనిపించలేదని పోలీసులు తెలిపారు. ఎక్సైజ్ శాఖలో మద్యం విక్రయాల్లో భారీ అక్రమాలు జరిగాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ శాఖ కార్యాలయం ఉద్యోగులపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రికార్డులు చెత్తకుప్ప వద్ద ఉంచి వీడియో తీసి ఫైల్ మాయం చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజయ్య ఆశయ సాధనకు కృషి

- వర్ధంతి సభల్లో వక్తలు

ప్రజాశక్తి- విఆర్.పురం (అల్లూరి జిల్లా)

అలుపెరగని మహనీయుడు సున్నం రాజయ్య అని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో పలుచోట్ల రాజయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. విఆర్.పురం మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ సున్నవారిగూడెం గ్రామంలో స్థూపం వద్ద సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, సున్నం రాజయ్య తల్లి కన్నమ్మ, భార్య సుక్కమ్మ, కుమారులు చంద్రావు, సీతారామరాజు, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. అనంతరం సున్నం రాజయ్య ఇంటి వద్ద సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు అధ్యక్షతన జరిగిన సభలో మంతెన సీతారాం మాట్లాడుతూ.. సున్నం రాజయ్య విద్యార్థి దశలోనే గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై మిలిటెంట్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజలు, ఆదివాసుల కోసం పోరాడారని తెలిపారు. పోలవరం నిర్వాసితుల తరపున పోరాటాలు చేసి, వారిని సంఘటితం పరచడం కోసం వేల కిలో మీటర్లు పాదయాత్ర చేశారన్నారు. ఏజెన్సీలోని ఆదివాసి ప్రజానీకానికి అండగా నిలిచారని, వారి హక్కుల అమలు కోసం ప్రజా పోరాటాలు చేస్తూనే, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళం వినిపించిన మహనీయుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. ఆయన చేసిన ఉద్యమాలు మరవలేనివని, ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రాజయ్య వర్ధంతి కార్యక్రమాలు అల్లూరి జిల్లాలోని ఎటపాక, కూనవరం, చింతూరు, రాజవొమ్మంగి మండలాల్లో జరిగాయి. రాజయ్య చిత్రపటాలకు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజవొమ్మంగిలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు పాల్గొన్నారు. పాడేరులోని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో రాజయ్య చిత్రపటానికి ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు పి.అప్పలనరసయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు బి.చిన్నయ్య పడాల్, జిల్లా అధ్యక్షులు ఎస్.ధర్మాన పడాల్ పూలమాల వేసి నివాళులర్పించారు.

సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, రాజయ్య కుటుంబీకులు

ఎస్‌డిఆర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 100 మందికి పైగా విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యార్థిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న ఆర్‌డిఒ, విద్యాశాఖ అధికారులు

నంద్యాల శివారులోని వెంకటేశ్వరపురం గ్రామం పరిధిలో ఉన్న ఎస్‌డిఆర్ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం పాఠశాల చైర్మన్ సతీమణి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భోజనాలను సుమారు 500 విద్యార్థులు తిన్నారు. అయితే కొద్దిసేపటికే వంద మంది విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. వెంటనే స్కూలు యాజమాన్యం అప్రమత్తమై అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం అందించింది. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తక్షణమే అధికారులను ఎస్‌డిఆర్ స్కూల్‌కు పంపారు. ఆర్‌డిఒ మల్లికార్జున రెడ్డి, డిప్యూటీ డిఇఒ మహబూబ్ బేగ్, మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్‌లు పాఠశాలకు వెళ్లి అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఫుడ్ పాయిజన్ వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని మల్లికార్జున రెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లు, పాఠశాలల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆర్‌డిఒ చెప్పారు.

భాషా పండితులకు ఉద్యోగోన్నతులేవీ?

- విద్యాశాఖ డైరెక్టర్‌కు టిఎన్‌యుఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఒ) పూల్‌లో ఉన్న భాషా పండితులకు న్యాయం చేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టిఎన్‌యుఎస్) కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు విజయరామరాజుకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామిశెట్టి వెంకటేశ్వర్లు శనివారం లేఖ రాశారు. స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్‌కు కేవలం భాషా పండిట్లు అర్హులుగా పరిగణిస్తూ 2017లో జిఓ 15 విడుదల చేశారని తెలిపారు. 2019లో లాంగ్వేజ్ పండిట్లు పోస్టులను అప్‌గ్రేడ్ చేసి జిఓ 77 ద్వారా ఎస్‌జిటిలను కూడా అర్హులుగా పరిగణించారని పేర్కొన్నారు. దీనివల్ల 1100 మంది డిఇఒ పూల్‌లోకి వెళ్లారని, దీంతో శాశ్వత స్థానాలు, కేడర్ లేవని వివరించారు. ఒకచోట పనిచేస్తూ మరోచోట తీసుకుంటూ ఐదేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. వీరికి ఉద్యోగోన్నతులు కల్పించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

రాజకీయ వేధింపులతో అంగన్‌వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్ (అన్నమయ్య జిల్లా)

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్త నాగరత్నమ్మ

రాజకీయ వేధింపులు భరించలేక అంగన్‌వాడీ కార్యకర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం పెద్దజంగంపల్లెలో చోటు చేసుకుంది. బాధితురాలి భర్త తెలిపిన వివరాల మేరకు... పెద్దజంగంపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో నాగరత్నమ్మ పనిచేస్తున్నారు. గత ప్రభుత్వంలో వీరికి జగనన్న ఇళ్లు మంజూరవ్వడంతో ఇంటిని నిర్మించుకుని అందులో నివసిస్తున్నారు. నాగరత్నమ్మ భర్త వైసిపి సానుభూతి పరుడు కావడంతో గత ఎన్నికల్లో ఆ పార్టీ తరపున ప్రచారం చేశాడు. ఈ కారణంతో నాగరత్నమ్మను పలు విధాలుగా టిడిపి వారు వేధింపులకు గురిచేశారు. మంత్రి అండదండలు తమకు ఉన్నాయని, ఇంటిని కూల్చివేయడానికి వచ్చామని వారు బెదిరించారు. దీంతో నాగరత్నమ్మ ఆత్మహత్యకు యత్నించారు. పోలీసులు కేసు నమోదు చేయలేదు.

రాజకీయ వేధింపులు తగవు : సిపిఎం

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు, అధికారుల బెదిరింపులు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. నాగరత్నమ్మను ఆస్పత్రిలో వారు పరామర్శించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారి పార్టీకి చెందిన రాజకీయ నాయకుల వేధింపులు, బెదిరింపులు తీవ్రతరం కావడంతో పురుగుల మందు తాగి నాగరత్నమ్మ ఆత్మహత్యకు యత్నించారని పేర్కొన్నారు. ఉద్యోగంలో నుంచి తొలగించాలని సూపర్‌వైజర్‌పై కూడా ఒత్తిడి తెచ్చారన్నారు. ఈ విషయాన్ని మంత్రి, కలెక్టర్, ఎస్‌పి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

విశాఖ ఉక్కును ప్రయివేట్‌పరం కానివ్వం

- కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విశాఖ ఉక్కును ప్రయివేట్‌పరం కాకుండా కాపాడతామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. ఏడాదికి రూ. నాలుగు వేల కోట్ల నష్టాల్లో నడుస్తున్న విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఆయన అలిపిరి వద్ద మీడియాతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి పెద్దపీట వేశారన్నారు.

ఎపికి ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ఇచ్చిందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేక హోదా విషయమై విలేకరులు ప్రస్తావించగా, ప్రత్యేక హోదాకు మించిన అదనపు ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్‌కు చేకూరుతాయని, ఎన్‌డిఎ పాలనలో అది జరిగి తీరుతుందని స్పష్టం చేశారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

Celebrating 100 Years of Trust

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ప్లాట్ నెం.50, 1వ ఫ్లోర్, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, రోడ్డు నెం.3, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం

ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై 22.08.2024 తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ-గవర్నర్‌పేట బ్రాంచి, ఫోన్స్: 9490743457 (BM) / 9030003619 (ABM)

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: 1) శ్రీ కార్తీక్ రాజపుత్ర, యజమాని: మెస్సర్స్ శ్రీ పద్మజ టెక్స్‌టైల్స్, తండ్రి: శ్రీ ఆర్.నాగేంద్రబాబు, 2) శ్రీమతి దేవి ప్రియాంక, భర్త: శ్రీ కార్తీక్ రాజపుత్ర, ఇరువురి చిరునామా: డి.నెం.76-8/9-12, ఆశ్రి పద్మజ టవర్స్, ఫ్లాట్ నెం.సి1, 3వ అంతస్తు, క్రాంబే రోడ్డు, స్వాతి థియేటర్ ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012. **నిర్మాణాత్మక స్వాధీనత తేది:** 18.01.2024. **బకాయి మొత్తం: TERM LOAN A/c No. 7957001600162701 క్రింద రూ.15,87,197/- (అక్షరాల పదిహేను లక్షల ఎనభై ఏడు వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + 02.08.2024** తేదీనుండి వడ్డీ + వ్యయాలు మొ॥.

ఆస్తి యొక్క వివరము: కృష్ణా జిల్లా-520012, విజయవాడ, భవానీపురం, వాసవి కళ్యాణమండపము రోడ్డు, వాటర్‌ప్లాంట్ దగ్గర, సమీప డోర్ నెం.76-4-18, ఆర్.యస్.నెం.66 నందు **శ్రీ కార్తీక్ రాజపుత్రకి చెందిన** 100 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కె.ఉదయభాస్కరరావు మరియు ఇతరుల చేత ఇతరులకు అమ్మిన ఆస్తి; **దక్షిణం:** కొత్తగా ఏర్పడిన మునిసిపల్ రోడ్డు; **తూర్పు:** మునిసిపల్ రోడ్డు మరియు **పడమర:** పాపరాజు వీర రాఘవయ్య యొక్క ఆస్తి. **లొకేషన్: అక్షాంశము: 16.531856' N & రేఖాంశము: 80.593933'E.**

రిజర్వుధర : రూ.56,56,000/- (అక్షరాల యాభై ఆరు లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే) (1% టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా : రూ.5,65,600/- (అక్షరాల ఐదు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము 22.08.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 21.08.2024 న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.,** 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999 (శ్రావణ్ జి), 9581498999 (హర్షిణి.ఎ), 8370969696 (బి.శివరామకృష్ణ), Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 02.08.2024, ప్రదేశం: హైదరాబాద్

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

సామాజిక పిశాచి

'మనిషికి సంబంధించి మన వరకూ వచ్చే విశ్వసనీయ సమాచారాల్లో అతి తక్కువ వర్ణానికి సంబంధించినదే. ఇది కొంచెం కూడా మనిషి గురించి చెప్పదు' అంటారు నోబెల్ సాహిత్య పురస్కార గ్రహీత, నల్లజాతి ప్రజలపై శతాబ్దాల అణచివేత రూపాలను తన రచనల్లో చిత్రించిన రచయిత్రి టోనీ మారిసన్. గాంధీజీని నల్లజాతీయుడైన కారణం చేతనే రైల్లోనుంచి తోసేసిన ఘటన తెలిసిందే. వర్ణవివక్ష ఎంత అమానవీయమైనదో, మానవాభివృద్ధికి ఎంత ఆటంకమో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయి. వర్ణ, కుల, లింగ వివక్ష లేని రంగం దాదాపుగా లేదనే చెప్పాలి. 17-18వ శతాబ్దంలో మొదలైన 'స్లేవ్ పెట్రోల్స్' కాలం నుంచి నల్లజాతీయులకు వ్యతిరేకంగా అమెరికా పోలీసులు అరాచకాలు కొనసాగుతున్నాయి. కాలం మారినా వెనుకటి సహజగుణాన్ని వదులుకోవడానికి అభిజాత్యం తోడైతే.. దాని రూపం అమానుషంగా వుంటుంది.

అమెరికాలో వర్ణవివక్ష తీవ్రతపై అలెక్స్ హేలీ 'రూట్స్' (తెలుగులో 'ఏడు తరాలు') అనే నవల రాశారు. ఆఫ్రికా నుంచి తీసుకొచ్చిన నల్ల జాతీయులపై సాగించే దురాగతాలను, చిత్రహింసలను కళ్లకు కట్టినట్లు ఈ నవలలో రాస్తాడు. ఇప్పటికీ అమెరికాలో ఎక్కడోకచోట వర్ణవివక్ష ఘటనలు చేసుకుంటూనే వుంటాయి. 2020లో శ్వేతజాతి పోలీస్ అధికారి కిరాతక దాడిలో జార్జ్‌ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడు చనిపోయిన సంగతి తెలిసిందే. చిప్స్ ప్యాకెట్ దొంగిలించాడని ఎనిమిదేళ్ల నల్లజాతి బాలుడి పట్ల అమెరికా పోలీసుల అమానుషత్వమూ వివాదాస్పదమైంది. టెన్నిస్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన సెరెనా విలియమ్స్‌ను మగవాడని నిందించారు. రన్నింగ్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన కాస్టర్ సెమెన్యాను కూడా మగవాడని నిందించారు. పారిస్ ఒలింపిక్స్ బాక్సింగ్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన ఇమేన్ ఖెలీఫ్‌నూ మగవాడని నిందిస్తున్నారు. 'విద్య, క్రీడలు తమ హక్కు అని, ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయిల కోసం ఇక్కడకి వచ్చాను' అంటూ మహిళల పట్ల తాలిబన్ల అణచివేత చర్యలపై స్ప్రింటర్ కిమియా యూసోఫీ ఒలింపిక్స్ వేదికగా నిరసన తెలిపారు. 'బాల్యంలో, పెరిగి పెద్దవుతున్న దశలో నేనూ రేసిజాన్ని ఎదుర్కొన్నా' అంటూ భారతీయ మూలాలున్న బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ఓ సందర్భంలో చెబుతాడు. తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీలో వున్న కమలా హారిస్‌ను 'భారతీయురాలా? నల్లజాతీయురాలా?' అంటూ హారిస్ ప్రత్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తన జాత్యాహంకారాన్ని ప్రదర్శిస్తూ... కమలా హారిస్ ఫ్యామిలీ ఫోటోను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. 'జాతి వివక్ష అనేది ప్రపంచాన్ని పట్టి పీడిస్తోన్న సామాజిక పిశాచి' అంటాడు వెస్టిండీస్ క్రికెట్ మాజీ కెప్టెన్ డారెన్ స్యామీ.

అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లోనే కాదు.. భారత్‌లోనూ వర్ణవివక్ష, కుల, లింగ వివక్ష కాల సర్పంలా ఒకదానికొకటి పెనవేసుకొని వున్నాయి. లింగ సమానత్వంలో భారత్ 129వ స్థానంలో వుందని డబ్ల్యుఇఎఫ్ ఇటీవల వెల్లడించింది. దేశంలో జాతి వివక్ష కూడా తక్కువేమీ లేదు. యుపి లో ముస్లిం బాలుడిని చెప్పుతో కొట్టాలంటూ ఒక టీచర్ విద్యార్థులను ప్రోత్సహించిన ఘటన తెలిసిందే. 'మాలో జాతి వివక్ష వుంటే, దక్షిణ భారతీయులతో కలిసి ఎందుకు జీవిస్తాం' అంటూ ఆర్‌ఎస్‌ఎస్‌కి చెందిన తరుణ్ విజయ్ వ్యాఖ్యానిస్తే.. 'ఒక నేరపూరిత చర్యను జాత్యహంకారంగా తప్పుగా పేర్కొంటున్నారు' అని తరుణ్ వ్యాఖ్యలను బిజెపి ప్రభుత్వం మొరటుగా సమర్థించింది అంటారు కాలమిస్ట్ ఆకార్ పటేల్ ఒక వ్యాసంలో. 'వాళ్ళు మీ అమ్మని హింసించినప్పుడు ఒక మొక్కను నాటు/ మీ నాన్నను హింసించినప్పుడు కూడా ఒక మొక్కను నాటు/ మీ తమ్ముడు, చెల్లెళ్లను హింసించినప్పుడు కూడా మొక్కలనే నాటుతూ పో/ అంతే కాదు, మీ నాయకులను, ప్రేమికులను చంపినప్పుడు కూడా మొక్కల్ని నాటు/ కానీ, వాళ్ళు నువ్వు నాటిన మొక్కలనే హింసించి, అడవినే నరికేయాలని చూసినప్పుడు మాత్రం/ వాళ్ళే తిరిగి మరొక యుద్ధానికి పూనుకున్నట్లే/ మనల్ని వాళ్ళతో యుద్ధానికి సన్నద్ధం చేసినట్లే' అంటారు వివక్షపై గళమెత్తిన ఆఫ్రో-అమెరికన్ రచయిత్రి ఆలిస్ వాకర్. అంటే, చెట్టుని ఆశకు, ఆత్మవిశ్వాసానికి, నూతనత్వానికి ప్రతీక. ప్రతిభ, సంకల్పం...ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్నిస్తుంది.

మహనీయుల మాట

ప్రతి దాంపత్యంలోను రెండు వైవాహిక జీవితాలు వుంటాయి. ఒకటి ఆమెది. రెండు అతనిది. అతనిది ఎప్పుడూ ఆమె దానికంటే మెరుగ్గా వుంటుంది.

- జెస్సీ బెర్నార్డ్, సామాజిక శాస్త్రవేత్త.

పార్లమెంటు ప్రమాణాలపై బిజెపి వేటు

ప్రస్తుతం

తెలకపల్లి రవి

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన మంత్రులు, బిజెపి నేతల అసహనం అడుగడుగునా తాండవించడం ఆశ్చర్యం కలిగించలేదు. మూడు ఎన్నికల్లో తొలిసారిగా బిజెపి ఆధిక్యత కోల్పోయి, ఎన్‌డిఎ లోని ఇతర భాగస్వాములపై ఆధారపడవలసి రావడం భరించలేనిదిగా వున్నట్టు స్పష్టమైంది. గత రెండు పర్యాయాలకు భిన్నంగా ఈ సారి కాంగ్రెస్ బలం పెంచుకుని అధికారిక ప్రతిపక్షంగా ఆవిర్భవించడం, రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత హోదా పొందడం మరింత దుర్భరంగా తయారైంది బిజెపికి. ఆయన కూడా ఇందుకు తగినట్టే నిశిత విమర్శలు, విసుర్లతో బిజెపిని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. హిందూత్వ రాజకీయాలపై తొలిసారి లోతైన చర్చకు దారితీసిన తీరు గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్నాం. అయితే రాజకీయ ప్రమాణాలతో రాజ్యాంగ నిబంధనలతో నిమిత్తం లేని ఉక్రోషంతో రెచ్చిపోయిన బిజెపి సభ్యులు, మంత్రులు ప్రతిపక్షాలపై రాహుల్ గాంధీపై రాష్ట్ర ప్రభుత్వాలపై ఇష్టానుసారం దాడి చేశారు. ఈ దాడి అనేక సందర్భాల్లో వికృతంగా తయారైంది. జుగుప్సగొల్పే భాష, చవకబారు ప్రయోగాలు, చులకన చేసే మాటలూ సభ గౌరవానికి మచ్చ తెచ్చే స్థాయికి చేరాయి. ఎన్‌డిఎ భాగస్వాములలో ఒకరిద్దరు తప్ప ఇతరులు ఈ వ్యవహారంలో పాల్గొనలేదుగాని వద్దని చెప్పే ప్రయత్నం కూడా చేసింది లేదు. పైగా వీలు చిక్కితే కేంద్రాన్ని, మోడీని పొగిడే ప్రయత్నం చేశారు. ఏతావాతా లోక్‌సభ సమావేశాలు మొత్తం రసాభాసగా మారాయి. దీనికి తగినట్టే చివర రోజుల్లో నూతన పార్లమెంటు భవనం లీకవడం, మరో రోజు నిజంగానే బురద నీరు కూడా రావడం ఆసక్తి కలిగించే పరిణామం. ఆర్భాటంగా కట్టిన నూతన భవనంలో ఇదెలా జరిగిందనే సమీక్ష లేకపోగా కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన విషాదాన్ని కూడా రాజకీయ వివాదంగా మార్చి విషం కక్కే ప్రయత్నం వెగటు పుట్టించింది. తన విమర్శలు తట్టుకోలేక ఇ.డి తో దాడులు చేయించాలని పథకాలు వేస్తున్నట్టు తెలిసిందని రాహుల్ గాంధీ చివరి రోజున వెల్లడించడంతో ఇది కక్ష సాధింపు పర్వంలోకి ప్రవేశించింది.

> **రాజకీయ ప్రమాణాలతో రాజ్యాంగ నిబంధనలతో నిమిత్తం లేని ఉక్రోషంతో రెచ్చిపోయిన బిజెపి సభ్యులు, మంత్రులు ప్రతిపక్షాలపై రాహుల్ గాంధీపై రాష్ట్ర ప్రభుత్వాలపై ఇష్టానుసారం దాడి చేశారు. ఈ దాడి అనేక సందర్భాల్లో వికృతంగా తయారైంది. జుగుప్సగొల్పే భాష, చవకబారు ప్రయోగాలు, చులకన చేసే మాటలూ సభ గౌరవానికి మచ్చ తెచ్చే స్థాయికి చేరాయి. ఎన్‌డిఎ భాగస్వాములలో ఒకరిద్దరు తప్ప ఇతరులు ఈ వ్యవహారంలో పాల్గొనలేదుగాని వద్దని చెప్పే ప్రయత్నం కూడా చేసింది లేదు. పైగా వీలు చిక్కితే కేంద్రాన్ని, మోడీని పొగిడే ప్రయత్నం చేశారు. ఏతావాతా లోక్‌సభ సమావేశాలు మొత్తం రసాభాసగా మారాయి.**

చక్రవ్యూహం వర్సెస్ వక్రవ్యూహం

మోడీ పాలనలో దేశం చక్రవ్యూహం (పద్యవ్యూహం)లో చిక్కుకుందని మధ్యతరగతి ఆశలను నిర్మలా సీతారామన్ వమ్ము చేశారని రాహుల్ సోదాహరణంగా ప్రసంగించారు. మోడీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ అనే ఆరుగురు మాత్రమే దేశాన్ని ఏలుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంబానీ అదానీల పేరు ప్రస్తావించడంపై స్పీకర్ అభ్యంతరం పెట్టగా ఎ1 ఎ2 అంటానని రాహుల్ చమత్కారం చేశారు! బడ్జెట్ ప్రక్రియ మొదలైన రోజున హల్వా చేయడం పరిపాటి. కాగా ఈ కార్యక్రమంలో దిగువ కులాల వారెవరూ లేరని కూడా ఆయన ఆరోపించారు. స్పీకర్‌తో సహా అనేక అభ్యంతరాలు చెబుతున్నా అడ్డు తగులుతున్నా రాహుల్ వెనక్కు తగ్గకుండా ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ చక్రవ్యూహం అనే మాట, ఆయన లేవనెత్తిన ఇతర అంశాలు ప్రజలను విస్తారంగా ఆకర్షించాయి. సరిగ్గా ఈ కారణం వల్లనే అవి పాలక పక్షానికి కంటగింపుగానూ మారాయి. నిజానికి ఆయన మాట్లాడుతున్నప్పుడే ఆర్థిక మంత్రి రెండు చేతులతో మొహాన్ని కప్పుకోవడం ద్వారా తన వ్యతిరేకతను, అపహాస్యాన్ని ప్రదర్శించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా పలువురు మధ్యలో అభ్యంతరాలు చెప్పే ప్రయత్నం చేశారు. వీటన్నిటినీ తట్టుకుంటూనే ఆయన అనుకున్న విధంగానే ప్రసంగాన్ని కొనసాగించగలిగారు. దాంతో ఆ తర్వాత తమ వంతు వచ్చినప్పుడు బిజెపి సభ్యులు కనీస విలువలు పాటించకుండా దండయాత్ర చేశారు. రాజకీయంగా సభలో గతంలో ఎవరూ ఉపయోగించని మాటలదాడి చేశారు.

రాహుల్ వెనకబడిన కులాల గురించి, జనగణనకు నిరాకరించడం ద్వారా వారికి అన్యాయం చేయడం గురించి మాట్లాడారు. కేంద్రమంత్రిగా వుండి నోటి జాడ్యంతో ఈసారి మాజీగా మిగిలిన అనురాగ్ ఠాకూర్ అధినేత మెప్పు కోసం దీన్ని దాడికి లక్ష్యంగా చేసుకున్నారు. ఆ క్రమంలో తనను తానే మర్చిపోయి ఇష్టానుసారం నోరు పారేసుకున్నారు. తన కులమే తెలియని వారు హిందువులా అంటూ ఆక్షేపించారు. రాహుల్ తాత ఫిరోజ్ గాంధీ, నానమ్మ ఇందిరా గాంధీ, తల్లి సోనియాల నేపథ్యాలనూ ప్రశ్నించారు. దీంతో సభలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. మీరు కులం పేరుతో నన్ను అవమానించవచ్చు. కానీ నేను కింది వర్గాల కోసం పోరాడుతూనే వుంటానని రాహుల్ బదులిచ్చారు. అయినా తర్వాత ఇతరు బిజెపి నేతలు కూడా అనురాగ్ ఠాకూర్‌కు వంత పాడారు. ఇక పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ఇదే వాదన చేస్తూ కాంగ్రెస్ కులం పేరుతో దేశాన్ని విభజించాలని కుట్ర పన్నుతున్నదనీ, అఖిలేష్ యాదవ్ కూడా వత్తాసునిచ్చారని ఆరోపించారు. వీధుల్లోంచి పార్లమెంటు లోకి హింసను తీసుకొచ్చే పథకం పన్నారన్నారు. ఇదే కోవలో ఇంకా చాలా మంది మంత్రులు ఎంపీలు సభలోనూ బయిట వ్యాఖ్యలలోనూ కూడా కులాల గురించి మాట్లాడితే తప్పేంటని ఎదురు దాడి చేశారు. ఇక్కడ సమస్య ఒక కుటుంబం గురించో వ్యక్తి గురించో కాదు. మత రాజకీయాలతో దేశంలో అసహన వాతావరణం సృష్టించిన పాలక పార్టీ కులగణనను వ్యతిరేకించడం కోసం కులం రచ్చ చేయడమే ఇక్కడ విపరీతం.

మోడీ వత్తాసు, కంగనా పైత్యం

దీనిపై మీడియాలోనూ రాజకీయ వర్గాలలోనూ తీవ్ర నిరసన విమర్శలు వచ్చాక కూడా కళ్లు తెరవకపోగా బిజెపి అగ్ర నాయకత్వమే అనురాగ్ ఠాకూర్‌కు అండగా నిలిచింది. స్వయంగా ప్రధాని మోడీ ఆయన ప్రసంగాన్ని ఆకాశానికెత్తారు. ప్రత్యర్థుల వాదనలను తిప్పికొట్టడం కోసం ఎలామాట్లాడాలో తెలియాలంటే అనురాగ్ ప్రసంగాన్ని పూర్తిగా ఆలకించాలని ఆదేశించారు. ఇక్కడో కొసమెరుపు. సభా ప్రమాణాలకు విరుద్ధంగా వుందని అనురాగ్ ఠాకూర్ ప్రసంగంలో వాక్యాలను స్పీకర్ ఓం బిర్లా తొలగించారు. కానీ మోడీ ఎక్స్‌లో ఆయన పూర్తి ప్రసంగాన్ని పొందుపరుస్తూ దాన్ని చదవాలని సలహా ఇచ్చారు. గతంలో వచ్చిన రూలింగ్‌లు, తీర్పుల ప్రకారం ఒకసారి సభ రికార్డుల నుంచి తొలగించిన భాగాలను ప్రచురించడం ప్రసారం చేయడం తప్పు. శిక్షార్హం. అందుకే ప్రతిపక్షాలు ప్రధానిపై సభా హక్కుల నోటీసు ఇవ్వాల్సి వచ్చింది. నిజానికి గతంలోనూ స్మృతి ఇరానీ వంటి వారి విషయంలో దుబారా మాటలను అడ్డుకోకపోగా మరింత రెచ్చగొట్టడం చూశాం, ఆ కోవకే చెందిన నటి, నూతన సభ్యురాలు కంగనా రనౌత్ మరో అడుగు ముందుకేసి రాహుల్‌పై వ్యక్తిగత దాడికి దిగారు.

కేరళపై దాడి

రాష్ట్రాలలో ప్రకృతి వైపరీత్యాల మీద కూడా ఇదే విధంగా దిగజారి మాట్లాడటంలో బిజెపి కొత్త రికార్డు సృష్టించింది. కేరళలోని వయనాడ్‌లో భయంకర స్థాయిలో కొండచరియలు విరిగిపడి మూడు వందల మంది దాకా మరణిస్తే బిజెపి సర్కారు నెంబర్ 2, హోం మంత్రి అమిత్ షా కు అక్కడ రాజకీయమే ముఖ్యమైంది. కొద్ది మాటలు సంతాపంతో మాట్లాడి ఆ వెంటనే పినరయి విజయన్ ప్రభుత్వంపై దాడి ప్రారంభించారు. కేంద్రం ముందస్తు అనేక హెచ్చరికలు పంపినా రాష్ట్రం స్పందించలేదని నింద వేశారు. తాము ప్రకృతి ఉత్పాతాల రక్షణ దళాలను పంపించామన్నారు. కానీ అవతలి వైపున మాట్లాడిన ముఖ్యమంత్రి విజయన్ ఇవన్నీ అవాస్తవాలని సోదాహరణంగా తేల్చేశారు. సాదాసీదా హెచ్చరికలు తప్ప అసాధారణ నష్టం జరగబోతుందన్న స్థాయిలో ఒక్కటి కూడా రాలేదన్నారు. కొండచరియలు విరిగి ముప్పు వాటిల్లాకే తీవ్ర హెచ్చరిక సంకేతాలు వచ్చాయని వాటి వివరాలను కూడా పొందుపర్చారు (ఆ వివరాలు మీడియాలో వచ్చాయి). దళాలను కూడా తమ అభ్యర్థనపై పంపారే గానీ కేంద్రం చొరవతో కాదని వెల్లడించారు. అయితే ఈ సమయంలో సహాయక చర్యలు ముఖ్యం తప్ప రాజకీయ వివాదాలు సాగించాలనుకోవడం లేదని విజయన్ హుందాగా ప్రకటించారు. కోవిడ్ సమయంలో కేరళ ఆదర్శంగా స్పందించందని మోడీతో సహా దేశమంతా అభినందించడం ఇక్కడ గుర్తుకు వస్తుంది. ఈ కాలంలో పరిస్థితి ఎలా మారిందో ఈ ఒక్క ఉదాహరణతో స్పష్టమవుతుంది.

> **కేరళలోని వయనాడ్‌లో భయంకర స్థాయిలో కొండచరియలు విరిగిపడి మూడు వందల మంది దాకా మరణిస్తే బిజెపి సర్కారు నెంబర్ 2, హోం మంత్రి అమిత్ షా కు అక్కడ రాజకీయమే ముఖ్యమైంది. కొద్ది మాటలు సంతాపంతో మాట్లాడి ఆ వెంటనే పినరయి విజయన్ ప్రభుత్వంపై దాడి ప్రారంభించారు. కేంద్రం ముందస్తు అనేక హెచ్చరికలు పంపినా రాష్ట్రం స్పందించలేదని నింద వేశారు. తాము ప్రకృతి ఉత్పాతాల రక్షణ దళాలను పంపించామన్నారు. కానీ అవతలి వైపున మాట్లాడిన ముఖ్యమంత్రి విజయన్ ఇవన్నీ అవాస్తవాలని సోదాహరణంగా తేల్చేశారు. సాదాసీదా హెచ్చరికలు తప్ప అసాధారణ నష్టం జరగబోతుందన్న స్థాయిలో ఒక్కటి కూడా రాలేదన్నారు. కొండచరియలు విరిగి ముప్పు వాటిల్లాకే తీవ్ర హెచ్చరిక సంకేతాలు వచ్చాయని వాటి వివరాలను కూడా పొందుపర్చారు.**

హక్కుల తీర్మానాలు

పార్లమెంటు నూతన భవనం లీకేజీ ఘటనలో ఇందుకు పూర్తి భిన్నంగా కేంద్రం వ్యవహరించడం ఆసక్తికరం. న్యూ విస్తా పేరిట హడావుడిగా ఏకపక్షంగా నూతన పార్లమెంటు భవనాలు నిర్మించి మోడీనే వ్యక్తిగతంగా ప్రారంభించడం రాష్ట్రపతిని కూడా ఆహ్వానించకపోవడం తీవ్ర విమర్శకు కారణమైంది. ఇంతలోనే ఆ భవనాలు లీకేజీ కావడం ఎవరైనా ఊహించగలరా? అదేం సమస్య కానట్టు డోమ్ గ్లాసులు అతుకు పెట్టడానికి వాడిన పదార్థంవల్ల లీకేజి జరిగిందని సరిపెడుతున్నారు. ఏదైనా ముందుగా పసిగట్టలేదు కదా? తగు జాగ్రత్తలు తీసుకోలేదు కదా? దీన్ని సమర్థించుకోలేక సతమతమవుతుండగానే పార్లమెంటు ప్రాంగణంలోకి వర్షపు నీరు భారీ ఎత్తున పారడం మొదలెట్టింది. కేరళ చాలా చిన్న రాష్ట్రం. జనసాంద్రత అత్యధికం. భిన్న ప్రకృతి నేపథ్యాలు, పర్యావరణ పరిస్థితులు. పేదరికం. అలాంటి చోట అనూహ్యమైన స్థాయిలో వర్షం, కుంభవృష్టితో కొండ చరియలు విరిగిపడితే రాష్ట్ర ప్రభుత్వ మహాపరాధమట. దేశ రాజధానిలో పూర్తిగా తమ కనుసన్నలలో నిన్న మొన్న కట్టిన పార్లమెంటు సౌధంలో నీళ్లు పారితే బాధ్యత లేదట. ద్వంద్వ ప్రమాణాలకు ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? బాధిత రాష్ట్రాన్ని ఆదుకునే బదులు బండలు మరో రెండు వేసే మోడీత్వ వ్యూహాలను ఏమంటాం? లోక్‌సభతో పాటు రాజ్యసభలోనూ ఇదే విధమైన విడ్డూరాలు చాలా జరిగాయి. స్వయంగా చైర్మన్‌గా దాన్ని నిర్వహించే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆరెస్సెస్ దేశభక్తి కీర్తనలు ఆలపించడం, అయినదానికి కానిదానికి ప్రతిపక్షాలపై దాడి చేయడం అందులో భాగమే. హోం మంత్రి అమిత్ షా కేరళ ప్రమాదంపై సభను తప్పు దోవ పట్టించే సమాచారం ఇచ్చినందుకు వామపక్ష ఎంపీలు రాజ్యసభ చైర్మన్‌కు హక్కుల నోటీసు ఇచ్చారు. ఎల్ 1 మోడీకి ఎల్ 2 అమిత్ షాకు కూడా హక్కుల నోటీసు ఇవ్వవలసిన పరిస్థితి గమనిస్తే పార్లమెంటు తీరు ఒక్క దెబ్బతో తెలిసిపోతుంది. తెలుగు ఎంపీలు మాత్రం వీటిని పెద్దగా పట్టించుకోకుండా ప్రాంతీయ పార్టీలుగా తమ వివాదాల్లోనే మునిగి తేలడం కొసమెరుపు. ★

అభిప్రాయం

డోలీ మోతలు వద్దు

భారతదేశం అనేక సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు కలిగిన దేశం. ఇందులో గిరిజనులు ప్రత్యేకమైన స్థానం కలిగి ఉన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, వారి జీవన విధానం మన సంస్కృతికి ప్రత్యేకమైన అందాన్ని తెచ్చిపెడతాయి. కానీ, వారిని అభివృద్ధి చేయడం అనేది ఒక ప్రధాన లక్ష్యం కావాలి. గిరిజనుల పరిస్థితి గిరిజనులు సాధారణంగా అరణ్య ప్రాంతాలలో, పర్వత ప్రాంతాలలో నివసిస్తారు. వారి జీవనోపాధి కష్టతరమైనది, సాంకేతిక పరిజ్ఞానం నుండి వేరుగా ఉంటుంది. వారి సమాజం ఎక్కువగా వ్యవసాయం, మత్స్యకార్యం, వేట, జంతువుల పెంపకంపై ఆధారపడుతుంది. విద్య, వైద్యం, ఆర్థిక స్థితి, వసతి సదుపాయాలు వంటి అంశాలలో వారు చాలా వెనుకబడ్డారు. గిరిజనులకు విద్య అందించడమనే విషయం అభివృద్ధి దిశగా అడుగులు వేయడమే. ఇందుకు గిరిజన ప్రాంతాలలో పాఠశాలలు స్థాపించడం, ఉపాధ్యాయులను నియమించడం, విద్యా సామగ్రి ఉచితంగా అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. గిరిజనులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి వృత్తులకు అనుకూలంగా ప్రోత్సాహకాలు, రుణాలు అందించడం ద్వారా వారు ఆర్థికంగా స్వతంత్రులు కావచ్చు. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం, ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది. గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతులు పటిష్టం చేయడం, మంచినీరు, విద్యుత్, రహదారులు, ఆరోగ్య కేంద్రాలు వంటి సదుపాయాలు కల్పించడం అవసరం. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రోత్సహించడం అవసరం. వారి కళలు, నృత్యాలు, పాటలు వంటి సాంస్కృతిక అంశాలను ప్రోత్సహించడం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావచ్చు. గిరిజనుల అభివృద్ధి కేవలం వారి జీవనోపాధిని మాత్రమే కాకుండా, సమాజంలో వారి స్థానం, గౌరవం, స్వతంత్రతను కూడా మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆ దిశగా ముందుకు సాగడం మన సమాజానికి, దేశానికి ఎంతో మేలు చేస్తుంది.

- డా॥ చిట్యాల రవీందర్,
సెల్ : 7798891795

చిన్నారుల్లో పోషకాహార లోపం

ఐదేళ్ల లోపు ప్రపంచ బాలల్లో దాదాపు 27 శాతం, అనగా 18.1 కోట్ల చిన్నారులు, తీవ్ర పోషకాహార లోపంతో బక్కచిక్కి పోతున్నారనే వార్త పౌర సమాజాన్ని నివ్వెరపరుస్తున్నది. యునిసెఫ్ తాజాగా విడుదలైన బాలల పోషకాహార నివేదిక-2024 నివేదిక ప్రకారం పిల్లల్లో పోషకాహార లోపం ప్రమాదకర స్థాయికి చేరిందని, అన్ని వర్గాల బాలల ఉజ్వల భవిత ప్రశ్నార్థకంగా మారిందని తెలుస్తున్నది. అల్పాదాయ, మధ్య ఆదాయ వర్గాల ఐదేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం అందడం లేదని, దీని వల్ల పిల్లల పెరుగుదల మందగించడం, అనారోగ్యాల పాలు కావడం, కుటుంబాలకు భారంగా మారడం జరుగుతున్నట్లు తేలింది. ప్రపంచ దేశాల్లో పోషకాహారలోప కోరల్లో చిక్కిన చిన్నారులు 65 శాతం వరకు దక్షిణ ఆఫ్రికా, సబ్-సహారా ఆఫ్రికా ప్రాంత 20 దేశాల్లోనే (ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, చైనా, కాంగో, ఈజిప్ట్, ఇథియోపియా, ఘానా, భారత్, ఇండోనేషియా, మయన్మార్, నైజీరియా, నైగర్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, సోమాలియా, సౌత్ ఆఫ్రికా, ఉగాండా, టాంజానియా, ఎమెన్ లాంటి దేశాలు) ఉన్నట్లు వివరించబడింది. ఇండియాలో దాదాపు 40 శాతం వరకు పిల్లలకు సరైన పోషకాహారం అందడం లేదని కూడా పేర్కొంది.

పోషకాహార లోపం పేద వర్గాల పిల్లలకు మాత్రమే కాకుండా మధ్య ఆదాయ కుటుంబాలకు చెందిన పిల్లల్లో కూడా కనిపించడం ఆశ్చర్యకరంగా తోస్తున్నది. బాధ పెడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మధ్య ఆదాయ కుటుంబాలకు చెందిన చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలకు అవసరమైన వైవిధ్యభరిత, పోషకాలతో కూడిన ఆహారం అందడం లేదని యునిసెఫ్ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పెరుగుతున్న అసమానతలు, వాతావరణ ప్రతికూల మార్పుల ఫలితంగా ఆహార పదార్థాల ధరలు చుక్కలను అంటడం, అనారోగ్యకర ఆహార పదార్థాలు

విచ్చలవిడిగా అందుబాటులోకి రావడం, అవాంఛనీయ మార్కెటింగ్ జిమ్మిక్కుల వలలో చిన్నారులు చిక్కడం, పిల్లల పెంపకం పట్ల పూర్తి అవగాహన లోపించడం లాంటి కారణాలతో పిల్లలకు పోషకాహారం అందడం కష్టంగా ఉంటున్నట్లు నిర్ధారణకు వచ్చారు. కుటుంబాల స్టేటస్, ట్రెండ్స్‌తో పాటు అసమానతలు రాజ్యమేలుతున్న వేళ లోకల్ నుండి గ్లోబల్ స్థాయి వరకు పోషకాహార లోప సంక్షోభం ఉప్పెన వలె చిన్నారుల బంగారు భవితను, ఎదుగుదలను ప్రశ్నార్థకం చేస్తున్నది. ప్రజా పంపిణీ వ్యవస్థలు విఫలం కావడం, పేదరికం వెక్కిరించడం, ఆదాయాల్లో కోతలు పడడం, ఉపాధులు ఎగతాళి చేయడం, అనారోగ్యకర ఆహార పదార్థాల వరద పారడం, కుటుంబ పెద్దలకు పూర్తి అవగాహన లేకపోవడం, సరైన ఆహారం అందించకపోవడం, విపత్తులు/యుద్ధాలు, వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం లాంటి పలు కారణాలతో చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. భారతీయ పిల్లల్లో 35.5శాతం స్టంటెడ్ (శారీరక అభివృద్ధి కుంటుపడడం), 19.3 వేస్టెడ్ (ఎత్తుకు తగిన బరువు లేకపోవడం), 32.1 శాతం అండర్ వెయిట్ (తక్కువ బరువు ఉండడం), 3 శాతం స్థూలకాయ లేదా అధిక బరువు సమస్య, 67 శాతం రక్తహీనత, 74 శాతం వరకు ఆరోగ్యకర ఆహారం దొరక్కపోవడం, 39 శాతం వరకు పోషకాహారం అందకపోవడం ప్రమాదకర హెచ్చరికగా తీసుకోవాలి. పోషకాహారం అందని కారణంగా ఆరోగ్య, విద్య, ఆర్థికాభివృద్ధి, సామాజిక సమస్యలు, దేశాభివృద్ధి లాంటివి కూడా ప్రభావితం అవుతాయని మనకు తెలుసు. పోషకాహారం అందుబాటులోకి తేవడంతో పాటు పారిశుధ్య, వైద్య ఆరోగ్య వసతులు, పర్యవేక్షణ లోపం, గర్భిణీల సమస్యలు కూడా ప్రభావితం అవుతున్నట్లు తేలింది.

ప్రభుత్వాలు చిన్నారుల వివరాలు సేకరించడం, పోషకాహారాన్ని పంపిణీ చేయడం/అందుబాటులో ఉంచడం, పిల్లల పెంపకంలో శ్రద్ధ వహించడం, వైద్య ఆరోగ్య వసతులను మారు మూల గ్రామాల్లో కూడా ఏర్పాటు చేయడం తప్పనిసరి. ఈ విషయాన్ని ప్రభుత్వాలతో పాటుగా పౌర సమాజమూ గుర్తించాలి. ప్యాకెట్, ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను దూరం పెట్టడం, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడం, స్థానిక భాషలో సమాచారాన్ని అందుబాటులో ఉంచడం లాంటివి పోషకాహార లోపానికి విరుగుడుగా ఉపయోగపడతాయని తెలుసుకోవాలి.

అధిక శాతం 5 ఏళ్ల లోపు భారతీయ చిన్నారులు పోషకాహార లోప వలలో చిక్కి బక్కచిక్కి పోవడం అనే సమస్య అనాదిగా మనల్ని వెంటాడుతున్నది. ప్రభుత్వాలు నేటి పిల్లలే రేపటి పౌరులని గుర్తించి చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలకు కావలసిన చర్యలను సకాలంలో తీసుకోవాలి. నేటి బాల భారతాన్ని రేపటి ఆరోగ్య యువ భారతంగా రూపొందించాలి. సుస్థిరాభివృద్ధికి నేటి నుంచే సంక్షేమ విత్తులు నాటి ఆరోగ్య భారతాన్ని తిరిగి నిర్మించుకుందాం. నేటి బాలలే రేపటి యువత అని, ఎల్లుండి వయోజనులని తెలుసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
సెల్ : 9949700037

కవిత్వం

దు:ఖ మేఘం



చినుకులు మొదలైన
తరవాత
కొండలు విరిగి
బురద అలుముకున్న స్వరం
ముక్కలు, ముక్కలుగా
విరిగి పడుతున్నప్పుడు
ఒకానొక చావు వార్తతో
పశ్చిమ కనుమలు
ప్రళయనాదంతో
హోరెత్తిపోతాయి.
కాఫీ తోటలో కూలీలు
గల్లంతు జాబితాలోకి
వెళ్లిపోయారు
వయనాడ్ ఆర్తనాదాలు
జలప్రళయ వాయులీనం
మృతదేహాల వెతుకులాట
దృశ్యం అదృశ్యమయ్యే
చివరి మజిలీ
బురదలో దొరికిన
ఇంటి గ్రూప్ ఫోటో మాత్రమే
సరైన చిరునామా ఇస్తుంది.
తెగిపడిన పాదముద్రల కోసం
వెతికి వెతికి అలసిపోయాను
ఎక్కడో ఒక శిథిల భవనం
కొండ చరియలు కింద
విశ్రాంతి తీసుకుంటుంది.
పూర్వపు ఆనవాళ్ళేవి లేని ఊర్లో
రూపం కనబడదు
మాట వినబడుతుంది
చినుకుల విలయం
విరిగిన కొండలు
ఊళ్లను ఊడ్చుకుంటూ
మృతదేహాలు తేలుకుంటూ
చలియార్ నదీ పరిగెత్తి
అలసిపోతుంది.
రాత్రి సమయం వాన బీభత్సం
ఉరితాడు అల్లుతున్నప్పుడు
చివరి ఊపిరి దగ్గర కంఠనాళం
ఏమని మాట్లాడి వుంటుంది??
అనేక నయనాలు విడిచిన
దు:ఖ మేఘం
ఇప్పుడు నన్ను అల్లుకుంటుంది

- అనితా కృష్ణ గండమళ్ళ
సెల్ : 9490876621

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఇంటి వెలుపల నుండి స్వల్ప శ్రేణి క్షిపణితో దాడి

- హనియే హత్యపై ఇరాన్ వెల్లడి

టెహ్రాన్: హమాస్ అగ్ర నేత ఇస్మాయిల్ హనియేను టెహ్రాన్‌లోని ఆయన నివాసం వెలుపల నుండి ప్రయోగించిన స్వల్ప శ్రేణి క్షిపణి (షార్ట్ రేంజ్ ప్రొజెక్టైల్) బలిగొన్నదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) శనివారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. ఇప్పటివరకు నిర్వహించిన పరిశోధనల ఆధారంగా హనియేపై దాడికి ఏడు కిలోల పేలుడు పదార్థాలతో కూడిన స్వల్ప శ్రేణి ప్రొజెక్టైల్సు ప్రయోగించినట్లు నిర్ధారణ అయిందని ఐఆర్‌జిసి పేర్కొంది. ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారానికి హాజరైన హనియే ఇరాన్ ప్రభుత్వ అతిథి గృహంలో బస చేశారు.

వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షుడు లామ్ ఎన్నిక

హనోయ్ : వియత్నాం అధ్యక్షుడు టొ లామ్ వియత్నాం కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం పత్రికా సమావేశంలో లామ్ ప్రకటించారు. హనోయ్‌లో శనివారం ఉదయం జరిగిన వియత్నాం కమ్యూనిస్టు పార్టీ 13వ కేంద్ర కమిటీ సమావేశంలో లామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు వారాల క్రితం మరణించిన పార్టీ ప్రధాన కార్యదర్శి గుయెన్ ఫు ట్రాంగ్, అంతకుముందు తరాల నేతలు సాధించిన విప్లవ విజయాలను పరిరక్షిస్తానని లామ్ ప్రతిన చేశారు. పార్టీని,ప్రజలను, సైన్యాన్ని మొత్తంగా ఐక్యంగా ఉంచేటట్లై నడిపిస్తానని పేర్కొన్నారు. లామ్ పార్టీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారంటూ జులై 18న పొలిటికల్ బ్యూరో ఒక నోటీసును జారీ చేసింది. ట్రాంగ్ ఆరోగ్యం క్షీణిస్తున్నందున ఆయన మృతి చెందడానికి ఒక రోజు ముందుగానే ఈ నియామకం జరిగింది. 19న ఆయన కన్నుమూశారు.

ఢిల్లీలో జరిగిన నిరసన ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బృందాకరత్

హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పాలస్తీనా రాయబారి అద్నాన్ ముహ్మద్ అబుల్వాజా

పాలస్తీనా ప్రజలకు సంఘీభావ వెల్లువ

- సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని పిలుపు
- తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలి
- ఢిల్లీలో వామపక్షాల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అమెరికా అండదండలతో అమానవీయ దాడులను నిరసిస్తూ పాలస్తీనా ప్రజానీకానికి దేశవ్యాప్తంగా వెల్లువలా సంఘీభావం వ్యక్తమవుతోంది. వామపక్షాలు, విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన కార్యకర్తలు వివిధ రూపాల్లో ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ కార్యక్రమాలు చేపట్టారు. ఢిల్లీలో వామపక్ష పార్టీల ఆధ్వర్యాన చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఐ ఎంఎల్ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి రవిరాయ్ మాట్లాడారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని, పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని, ఇజ్రాయెల్‌పై సైనిక ఆంక్షలు విధించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ మాట్లాడుతూ.. పాలస్తీనాకు ఎల్లప్పుడూ సంఘీభావం ఉంటుందని, ప్రజలు ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాలని అన్నారు. పాలస్తీనాలోని పిల్లలు, ప్రజలపై అనాగరిక భయానక దాడి కొనసాగుతోందని అన్నారు. 'భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు సైనిక వస్తువులను సరఫరా చేయడానికి వీలున్న అన్ని లైసెన్సులనూ రద్దు చేయాలి. దేశంలో తయారు చేసిన డ్రోన్‌లు, పేలుడు పదార్థాలు పంపుతున్నారు. యుద్ధంలో, పాలస్తీనాపై మారణహోమంలో ఉపయోగిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ నుండి భారతదేశం కూడా సైనిక, భద్రతా పరికరాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది ఇజ్రాయెల్ తన చర్యల్లో ఆర్థికంగా సహాయపడుతుందని అన్నారు. పాలస్తీనా కార్మికుల స్థానంలో ఇజ్రాయెల్‌కు భారతీయ కార్మికులను పంపినందుకు ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. 'వేలాది మంది కార్మికులు ఇజ్రాయెల్‌కు పంపారు. ఇది ఇజ్రాయెల్ జియోనిస్ట్ ప్రభుత్వం వర్ణ వివక్ష విధానానికి ప్రత్యక్ష మద్దతు' అని ఆమె విమర్శించారు. గాజాలో కొనసాగుతున్న దాడిని మతపరమైన యుద్ధంగా చిత్రీకరిస్తున్నారని, ఇది నిజం కాదని అన్నారు. ప్రపంచం చూసిన అత్యంత ఘోరమైన భయానక సంఘటనల్లో భారతదేశం భాగస్వామిగా ఉందని విమర్శించారు.

హద్దుమీరిన ఇజ్రాయిల్ దాష్టీకాలు : ఎస్ఎఫ్ఐ

పాలస్తీనా ప్రజలపై సామ్రాజ్యవాదుల అండదండలతో ఇజ్రాయిల్ హద్దుమీరి దాష్టీకాలు కొనసాగిస్తోందని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడులను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చింది. పాలస్తీనా ప్రజలపై సామ్రాజ్యవాద-జియోనిస్ట్ దురాక్రమణకు నిరసనగా ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా సంఘీభావ దినోత్సవాన్ని నిర్వహించింది. శనివారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జరిగిన సదస్సుకు పాలస్తీనా రాయబారి అద్నాన్ ముహ్మద్ అబుల్వాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమెరికా సామ్రాజ్యవాదం మద్దతుతో ఇజ్రాయెల్ జియోనిస్ట్ శక్తులు పాలస్తీనా ప్రజలపై జరిపిన దాడి అన్ని హద్దులూ దాటిందని అన్నారు. దీనిపై అమెరికా యూనివర్సిటీలతో సహా వెల్లువెత్తుతున్న నిరసనలు, ఆగ్రహం ఆశాజనకంగా ఉన్నాయని అన్నారు. క్యూబా రాయబారి అబెల్ అబల్లే, ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను, ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, ఉపాధ్యక్షులు ప్రతీక్ ఉర్ రెహ్మాన్, సంగీత దాస్, ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, సెక్రటేరియట్ మెంబర్ ఐషి ఘోష్ మాట్లాడారు.

వయనాడ్‌కు అండగా అన్నదాతలు

- కేరళ సహాయ నిధికి రూ.కోటి విరాళం
- ఎఐకెఎస్ కేంద్ర కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పవడంతో పాటు అపార నష్టం సంభవించిన నేపథ్యంలో జాతియ విపత్తుగా ప్రకటించాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తమవుతున్నా కూడా మీనమేషాలు లెక్కిస్తూ కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు వివిధ రూపాల్లో సాయమందించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కష్టకాలంలో కేరళకు అండగా నిలుద్దామని రైతులు పిలుపునిచ్చారు. మహా విపత్తును ధీరోచితంగా ఎదుర్కొంటున్న కేరళకు తమ వంతుగా తొలి విడతగా రూ.కోటి విరాళాన్ని అందజేయాలని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) నిర్ణయించింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ (ఎస్ఐఎఎం) సమావేశ మందిరంలో రెండు రోజుల పాటు ఎఐకెఎస్ కేంద్ర కమిటీ సమావేశాల శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశానికి దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి 70 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే అధ్యక్ష ఉపన్యాసం చేయగా, ఎఐకెఎస్ ప్రధాన కార్యాదర్శి విజు కృష్ణన్ నివేదికను ప్రవేశ పట్టారు. దేశాన్ని చుట్టుముట్టిన తీవ్ర వ్యవసాయ సంక్షోభంపైనా, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపైనా సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. కేంద్రం అవలంబిస్తున్న వినాశకర విధానాలను తిప్పికొట్టేలా, కనీస మద్దతు ధర చట్టం సాధించేలా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. తొలుత వయనాడ్ కొండచరియలు ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం ప్రకటిస్తూ ఎఐకెఎస్ కేంద్ర కమిటీ సమావేశం నివాళులర్పించింది. ప్రభుత్వం కొనసాగిస్తున్న సహాయక కార్యక్రమాల్లో ఎఐకెఎస్ కార్యకర్తలు సైతం సాహసోపేతంగా పాల్గొంటున్నారని సంబంధిత నేతలు తెలిపారు. దీంతో పాటు కేరళ సహాయ నిధికి తొలి విడతగా ఎఐకెఎస్, కేరళ కర్షక సంఘం సంయుక్తంగా రూ.కోటి విరాళం అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు. కాగా ఎఐకెఎస్ తమిళనాడు రాష్ట్ర కమిటీ ప్రతినిధులు రూ.లక్ష రూపాయల చెక్కును బాధ్యులకు అందజేశారు. వయనాడ్ బాధితుల కోసం ఈ నెల 10న దేశవ్యాప్తంగా ప్రజల నుంచి నిధుల సేకరణ కార్యాక్రమం చేపట్టాలని ఎఐకెఎస్ పిలుపునిచ్చింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర కమిటీ సభ్యులు పి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ నుండి జాతీయ సహాయ కార్యదర్శి టి సాగర్, కేంద్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

- కొల్‌కతా విమనాశ్రయం జలమయం
- వణుకుతున్న ఉత్తరాది
- మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు హెచ్చరికలు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జలాశయాలు నిండుకుండలా తొణికిసలాడుతున్నాయి. రహదారులు, నివాస ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వానలతో రాజధాని నగరం కోల్‌కతాలోని విమానాశ్రయం జలమయంగా మారింది. అక్కడ విమానాలు పార్క్ చేసిన ప్రాంతంలోకి నీళ్లు వచ్చిన దశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పలు విమానాల చక్రాలు పైభాగం వరకు నీట మునిగాయి. కోల్‌కతాతో పాటు హావ్‌డా, సాల్ట్ లేక్, బారక్‌పోర్‌లో కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాల్లో మోకాళ్లలోతు వరద నీరు చేరింది. దీంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పురులియా, ముర్షిదాబాద్, మాల్డా, దార్జిలింగ్‌లకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. గత శుక్రవారం రాజధాని నగరంలో మిశ్రమ వాతావరణ పరిస్థితులు కనిపించాయి. ఒకవైపు 7సెం.మీ. వర్షపాతం.. మరోవైపు 30 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. మరోపక్క విమానాశ్రయంలోకి వరదనీరు రావడంతో రన్‌వే, ట్యాక్సీవేలు నీటిమయంగా మారాయి.

భారీ వర్షాలతో ఉత్తరభారతావని చిగురుటాకులా వణికిపోతోంది. మెరుపు వరదల వల్ల హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక ఊరే కొట్టుకుపోయింది. ఉత్తరాఖండ్‌లో కేదార్‌నాథ్‌కు చేరుకునే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్‌లో హరిద్వార్, డెహ్రాడున్, టెహ్రీ, రుద్ర ప్రయాగ్, నైనిటాల్‌లలో 16 మంది చనిపోయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో కుండపోత వర్షాల కారణంగా 20 మంది పైగా చనిపోయారని, కాగా గల్లంతైనవారిలో ఇప్పటికీ 53 మంది ఆచూకీ తెలియరాలేదని ప్రభుత్వ ఉన్నతాధికారులు శనివారం మధ్యాహ్నం తెలిపారు. అయితే బంగళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 6 వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది.

ఆహార ధాన్యాల సమృద్ధి దేశంగా భారత్

- ఐసిఎఇ ప్రారంభోత్సవంలో మోడీ

న్యూఢిల్లీ : భారత్ ఆహార ధాన్యాల సమృద్ధి దేశంగా మారిందని, ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు పరిష్కారాలను అందించేందుకు కృషి చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. ఆహార ధాన్యాలు, పళ్ళు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు ఉత్పత్తుల్లో భారత్ రెండో స్థానంలో వుందన్నారు. 32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సమావేశాన్ని (ఐసిఎఇ) ప్రధాని మోడీ ఇక్కడ శనివారం ప్రారంభించారు. 65 ఏళ్ళ తర్వాత భారత్ ఈ సమావేశానికి ఆతిథ్యమిస్తోంది. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ కూడా సుస్థిర వ్యవసాయంపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిందన్నారు. గతంలో భారత్ ఈ సమావేశానికి ఆతిథ్యాన్ని ఇచ్చినప్పటికి భారత్‌కు కొత్తగా స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. దేశ వ్యవసాయ, ఆహార భద్రతకు సవాలుగా నిలిచిన సమయమని అన్నారు. కానీ ఇప్పుడు భారత్ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సమృద్ధిని సాధించిందన్నారు. పాలు, పప్పు ధాన్యాలు, మసాలాల ఉత్పత్తలో ప్రపంచంలోనే నెంబర్ వన్ ఉత్పత్తిదారుగా భారత్ వుందన్నారు. దాదాపు 70దేశాల నుండి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. మూడేళ్ళకోసారి జరిగే ఈ సమావేశాలను అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థిక వేత్తల సమాఖ్య ఆగస్టు 2 నుండి 7వరకు నిర్వహిస్తోంది.

కేరళకు స్పర్శ ఫార్మా రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

Sparsha Pharma

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్పర్శ ఫార్మా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కేరళకు రూ.5 లక్షల విరాళం ప్రకటించింది. కొండచరియలు విరిగిపడటంతో వందలాది మంది ప్రాణాలు కోల్పవడంతో పాటు వందలాది ఇళ్లు, మౌలిక సదుపాయాలకు అపార నష్టం వాటిల్లిందని, ఎనలేని ఈ నష్టాన్ని భర్తీ చేసేందుకు తమ వంతు సాయంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద రూ.5 లక్షలు అందజేస్తున్నట్లు స్పర్శ ఫార్మా సిఇఒ డాక్టర్ డాంగే వీరపనేని ఒక ప్రకటనలో తెలిపారు. కష్టకాలంలో ఇదివరకు కూడా దేశానికి, రాష్ట్రానికి తాము సాయాన్ని అందజేశామని, ఇక ముందు కూడా ప్రజలకు సహాయం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలనేది తమ సంస్థ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఆయన తెలిపారు. స్పర్శ ఫార్మా సంస్థ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తోంది. క్యాన్సర్ రోగుల కోసం ట్రాన్స్‌డెర్మల్ ఉత్పత్తుల అభివద్ధి మరియు ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఉంది.

వయనాడ్ బాధితులకు ప్రత్యేక టౌన్‌షిప్

(మొదటి పేజీ తరువాయి)

భాగాలు కూడా గుర్తు తెలియాల్సివుందన్నారు. వీటిని జిల్లా యంత్రాంగానికి అప్పగించారు. విపత్తు ప్రాంతం నుంచి 504 మంది క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. వీరిలో 81 మంది ప్రస్తుతం వాయనాడ్, కోజికోడ్, మలప్పురం జిల్లాల్లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. 205 మంది ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారని వివరించారు. కొండచరియల బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 10 శిబిరాల్లో 1707 మంది నివసిస్తున్నారని ఆయన తెలిపారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH23)
M.V.C. No. 596/2024
PETITIONER: Smt. Manjuala .N. & others
-V/s-
RESPONDENTS: Sri. Gogulagunta Rama Krishna & another
NOTICE TO RESPONDENT No.1
1. **Sri. Gogulagunta Rama Krishna**, S/o. Gogulagunta Nagarjuna, No.35-35-36, Jamindar Street, Vijayawada, Machavaram, Vijayawada Urban, NTR, Andhra Pradesh- 520 004.
WHEREAS, the petitioner has filed above claim petition for grant of compensation of Rs.50,00,000/- on account of death of Ravindra Kumar.S @ Raveendra Kumar in a road traffic accident occurred on 24-11-2023 at about 5.00 P.M near Bethamangala Bridge, Tamaka, Bengaluru-Chennai, NH-75 Road, Kolar Town, involving a Lorry bearing registration No. AP-39-T-5858 which belongs to you, you are hereby directed to appear before this Hon'ble Authority in person or through an advocate to answer all the materials relating to the case on **15-10-2024** at **11:00 AM** failing which matter will be determined placing you ex-parte.
Given under my hand and seal of this Authority on 31-07-2024
By order of the Court, Assistant Registrar Court of Small Causes, Bengaluru.
Advocate for Petitioner:
Reeyazulla Sharief
No. 20-B, 2nd Floor, H.M.S. Complex, Cubbonpet Main Road Bangalore-560002.

అమెరికాలో పెరిగిన నిరుద్యోగం !

వాషింగ్టన్ : జులై మాసంలో అమెరికాలో నిరుద్యోగం 4.3శాతానికి పెరిగింది. గత మాసంలో కేవలం 1,14,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి. దీంతో లేబర్ మార్కెట్ మందకొడిగానే సాగనుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని అమెరికా లేబర్ విభాగం శుక్రవారం పేర్కొంది. ఆరోగ్య సంరక్షణ, నిర్మాణం, రవాణా, గోదాములు వంటి రంగాల్లో ఉపాధి పెరగగా, సమాచార పరిశ్రమలో ఉద్యోగాలు పోయాయని కార్మిక గణాంకాల బ్యూరో తెలిపింది. 2021 అక్టోబరు నుండి చూసినట్లైతే ఈ 4.3 శాతం నిరుద్యోగపు రేటే అత్యధికంగా వుంది. జులై తాజా డేటాను గమనంలోకి తీసుకుంటే నిరుద్యోగపు రేటు వరుసగా నాలుగు మాసాలుగా పెరుగుతునే వస్తోంది. లేబర్ మార్కెట్ బలహీనంగా వుండి క్షీణిస్తోంది. ఫిబ్రవరిలో కూడా నిరుద్యోగం రేటు 3.9శాతానికి పెరిగింది. ఇది కూడా గత రెండేళ్ళకాలంలోనే అత్యధికంగా నమోదైంది. మార్చిలో చాలా స్వల్పంగా తగ్గి 3.8శాతం నమోదైంది. ఏప్రిల్‌లో మళ్ళీ పెరిగింది. మేలో 4శాతానికి చేరింది. జూన్‌లో నిరుద్యోగం 4.1శాతానికి చేరుకుంది. జులైకు వచ్చేసరికి 4.3శాతానికి పెరిగింది. ఏడాదిలో మిగిలిన కాలం కూడా నిరుద్యోగం రేటు పెరిగే ముప్పు పొంచి వుందని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ పాలసీ రీసెర్చ్‌లో ఆర్థికవేత్త డేన్ బాకర్ వ్యాఖ్యానించారు.

న్యూయార్క్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో పెద్ద సంఖ్యలో క్యూ కట్టిన అమెరికన్లు

పేదరికం, రుణభారం అధిగమిస్తేనే అభివృద్ధి

- కాలం చెల్లిన విధానాలతో వృద్ధి అసాధ్యం
- ప్రపంచబ్యాంక్ తాజా నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : రాబోనే దశాబ్దాలలో అత్యధిక ఆదాయం కలిగిన దేశాల హోదాను పొందాలంటే భారత్ సహా వందకు పైగా దేశాలు అనేక అడ్డంకులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రపంచబ్యాంక్ తెలిపింది. పేదరికం నుంచి, రుణభారాల నుంచి ప్రజలను విముక్తి చేసి ప్రగతిశీల విధానాలతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొంది. వరల్డ్ బ్యాంక్ ప్రపంచ అభివృద్ధి నివేదిక-2024 ప్రకారం అమెరికా తలసరి ఆదాయంలో కేవలం మూడో వంతుకు చేరుకోవాలన్నా మన దేశానికి సుమారు 75 సంవత్సరాలు పడుతుంది. అదే మైలురాయికి చేరుకోవడానికి చైనాకు 10 సంవత్సరాలు, ఇండోనేషియాకు సుమారు 70 సంవత్సరాలు పడుతుంది. ఆదాయ సముపార్జనలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు ప్రపంచబ్యాంక్ అధ్యయనం కొన్ని సూచనలు చేసింది. ఇందుకోసం ఆయా ఆర్థిక వ్యవస్థల అర్ధ శతాబ్దపు పనితీరును పరిశీలించింది.

గత సంవత్సరం చివరి నాటికి ఓ మోస్తరు ఆదాయం పొందుతున్న దేశాలు (మిడిల్ ఇన్‌కమ్ కంట్రీస్) 108 ఉన్నాయి. ఇవి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. ఈ దేశాల మొత్తం జనాభా ఆరు బిలియన్లు. ప్రపంచ జనాభాలో 75 శాతం ఈ దేశాల్లోనే నివసిస్తున్నారు. అయినప్పటికీ వీరిలో మూడింట రెండు వంతుల మంది పేదరికంలో మగ్గిపోతున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో అనేక సవాళ్లు ఎదుర్కోక తప్పదు. ఆ దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. రుణభారం అధికమవుతోంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయి. పర్యావరణ సంబంధమైన ఆందోళనలు తలెత్తుతున్నాయి.

ఇప్పటికీ శతాబ్దం నాటి విధానాలే

కాలం చెల్లిపోయిన విధానాలపై ఆధారపడడం అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. ఇది వేగం పెంచే ఉద్దేశంతో కారును ఫస్ట్ గేర్‌లో నడపడం వంటిది. శతాబ్దం మధ్య నాటికి సుసంపన్నమైన సమాజాలను నిర్మించాలంటే వెనుకబడకూడదని, నూతన విధానాన్ని, వైఖరిని రూపొందించుకోవాల్సి ఉంటుందని ప్రపంచబ్యాంక్ గ్రూప్ ప్రధాన ఆర్థికవేత్త ఇందర్‌మిత్ గిల్ సూచించారు. 'ఓ మోస్తరు ఆదాయాన్ని పొందుతున్న దేశాలు ఇప్పటికీ గత శతాబ్దం నాటి విధానాలనే అనుసరిస్తున్నాయి. పెట్టుబడులను పెంచడానికి రూపొందించిన విధానాల పైనే ప్రధానంగా ఆధారపడుతున్నాయి. ఇదెలా ఉన్నదంటే ఫస్ట్ గేర్‌లో కారు నడుపుతూ వేగంగా వెళ్లాలని అనుకోవడం' అని ప్రపంచబ్యాంక్ నివేదిక వ్యాఖ్యానించింది.

ఆ మూడు అంశాలపై దృష్టి

వర్ధమాన దేశాలు ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని నివేదిక సూచించింది. అధిక ఆదాయం పొందుతున్న దేశంగా హోదా పొందాలంటే పెట్టుబడులు, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంపై దృష్టి పెట్టాలని ప్రతిపాదించింది. ప్రపంచ నేతలను అనుసరించడం కంటే పరిధులు దాటి సొంత ఆలోచనలతో ముందుకు సాగాలని తెలిపింది. ఈ విధానాన్ని అవలంబించి దక్షిణ కొరియా విజయం సాధించిందని గుర్తు చేసింది. దాని తలసరి ఆదాయం 1960లో 1,200 డాలర్లు ఉంటే 2023 నాటికి 33,000 డాలర్లకు చేరిందని చెప్పింది.

సంస్థల వృద్ధి రేటు తక్కువ

అమెరికా సంస్థలతో పోలిస్తే భారత్, మెక్సికో, పెరూ దేశాల సంస్థల వృద్ధి రేటు చాలా తక్కువగా ఉన్నదని ప్రపంచబ్యాంక్ నివేదిక ఎత్తిచూపింది. అభివృద్ధికి అవకాశం ఉన్న సంస్థల్లో సైతం చైతన్యం కొరవడిందని, అవి మార్కెట్ నుండి చిన్న చిన్న సంస్థలను కూడా కదిలించలేకపోతున్నాయని వ్యాఖ్యానించింది. ఓ మాదిరి ఆదాయం ఉన్న దేశాల్లో ఇప్పటి వరకూ కేవలం 34 మాత్రమే అధిక ఆదాయం కలిగిన దేశాల హోదాను పొందాయని, వీటిలో మూడో వంతుకు పైగా దేశాలు యూరోపియన్ యూనియన్‌లో విలీనం కారణంగానో లేదా చమురు ద్వారానో ప్రయోజనం పొందాయని వివరించింది.

నీతి ఆయోగ్ ఏం చెప్పింది?

2047 నాటికి భారత్ 3.36 ట్రిలియన్ డాలర్ల నుండి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని '2047 నాటికి వికసిత్ భారత్' పేరిట నీతి ఆయోగ్ ఇటీవల రూపొందించిన అప్రోచ్ పేపర్ తెలిపింది. తలసరి వార్షిక ఆదాయం 2,392 డాలర్ల నుండి 18,000 డాలర్లకు పెరుగుతుందని చెప్పింది.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట -1 బ్రాంచి (34640), డి.నెం. 33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట యుబిఐ-1 బ్రాంచి, డి.నెం. 33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీలక్ష్మి సీడ్స్ & పెస్టిసైడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మాణిక్యాల సతీష్‌కుమార్,** డి.నెం. 7-56, ఎస్‌బిఐ దగ్గర, కాజా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522503. **హామీదారు : శ్రీ మాణిక్యాల సతీష్ కుమార్,** తండ్రి : మాణిక్యాల లక్ష్మయ్య, డి.నెం. 8-41, యాదవ రామాలయ వీధి దగ్గర, కాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522503 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 28,24,014.79/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల పద్నాలుగు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 15-05-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 31-07-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట యుబిఐ-1 బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 28,24,014.79/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల పద్నాలుగు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 కి చెందిన సమానమైన తనఖా : పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 134/3 (సమీప డి.నెం. 8-129/1 & 8-41) వద్ద 283.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలమునకు తూర్పు వైపున 134.06 చ॥గ॥లు లేదా 112.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** కె. శ్రీనివాసరావు గారి స్థలము - 30.03 అ॥, **దక్షిణం :** యం. వెంకటరావు గారికి చెందిన ఆస్తి - 37.00 అ॥, **పడమర :** యం. మురళీ గోపి గారికి చెందిన ఆస్తి - 32.09 అ॥, **ఉత్తరం :** చావా తారకరామారావు గారికి చెందిన ఆస్తి - 39.05 అ॥, **విస్తీర్ణం : పై సరిహద్దుల మధ్య 134.06 చ॥గ॥లు లేదా సమానమైన 112.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.**
ఐటమ్ నెం. 2 (నడవ స్థలము) : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 134/3 వద్ద 26.47 చ॥గ॥లు లేదా 22.13 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము (సమీప డి.నెం. 8-129/1 & 8-41) **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన ఆస్తి హద్దు - 6.00 అ॥, **దక్షిణం :** యం. మురళీ గోపి గారికి చెందిన ఆస్తి - 40.00 అ॥, **పడమర :** పంచాయితీ బజారు - 6.00 అ॥, **ఉత్తరం :** చావా తారకరామారావు గారికి చెందిన ఆస్తి - 39.05 అ॥. ఐటమ్ నెం. 1 మరియు ఐటమ్ నెం. 2 రెండు ఆస్తుల విస్తీర్ణం 160.53 చ॥గ॥లు లేదా 134.22 చ॥మీ॥లు.

తేది : 31-07-2024
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/238/2023 in OA/124/2018

(1) కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ హైస్కూల్ క్యాంపస్, గుంటూరు జిల్లా (ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. ఎ ఆర్ ట్రేడర్స్ & ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.124/2018 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **10.05.2023** తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.2,57,75,596/- (అక్షరాల రెండు కోట్ల యాభై ఏడు లక్షల డబ్బై ఐదు వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయలు)** + వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి. నెం.238/2023** నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s. ఎ ఆర్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి. అళ్ల లలిత కుమారి, భర్త: రత్నా రెడ్డి, 4వ అంతస్తు, సంత్, నవభారత్‌నగర్, గుంటూరు-522006.
(CD-2) **శ్రీమతి. అళ్ల లలిత కుమారి**, భర్త: రత్నా రెడ్డి, డి.నెం. 4-20-33/1/1, 5వ లేను, నవభారత్‌నగర్, గుంటూరు-522006.
(CD-3) **శ్రీమతి గాజుల శ్రీదేవి**, భర్త: చైతన్య కుమార్, ఫ్లాట్ నెం.101, ఎస్‌పి టవర్స్, 7వ లేను, విజయపురి, జెకెసి కాలేజీ రోడ్డు, గుంటూరు-522007.
(CD-4) **శ్రీ లేళ్ల శ్రీనివాస రెడ్డి, తండ్రి: శివ రామ కృష్ణా రెడ్డి,** డి.నెం.26-44-65/3/4, వెంకట రమణ కాలనీ, గుంటూరు-522006
(CD-5) **శ్రీ లేళ్ల వేమా రెడ్డి, తండ్రి: శివరామకృష్ణా రెడ్డి,** డి.నెం 8-96, పేరిచర్ల, గుంటూరు జిల్లా.
(CD-6) **లేళ్ల వెంకటేశ్వర రెడ్డి, తండ్రి: శివ రామకృష్ణా రెడ్డి,** డి.నెం. 8-96, పేరిచర్ల, గుంటూరు జిల్లా.
(CD-7) **లేళ్ల శివరామకృష్ణ రెడ్డి,** తండ్రి: సాంబిరెడ్డి, డి.నెం.26-44-65/3/4, వెంకట రమణ కాలనీ, గుంటూరు-522006.
(CD-8) **లేళ్ల గోవిందమ్మ,** భర్త: లేళ్ల శివరామకృష్ణ రెడ్డి, డి.నెం.26-44-65/3/4, వెంకట రమణ కాలనీ, గుంటూరు-522006
(3) తేది **23.05.2024** నాటికి బకాయి రూ. **7,16,52,393/-** (తేది 23.05.2024 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 04.09.2024, సా॥ 4 గం.ల వరకు **వేలం తేది: 06.09.2024**

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-ఎ	ఎ.1.48 సెంట్లు / 7163.2 చ॥గ॥ ఇండస్ట్రియల్ భూమి	రూ. 5,73,05,600	రూ. 57,30,560/-	రూ. 2,00,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: andhra@c1india.com
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **05.09.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ నాగరాజ్ సి మీషి, చీఫ్ మేనేజర్ (మొబైల్ నెం. 8331011695),** ఇ-మెయిల్ ఐడి: **armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు
షెడ్యూల్-ఎ: D4,6,7,8కు చెందిన ఆస్తి: గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు గ్రామపంచాయితీ మరియు గ్రామం, గుంటూరు రూరల్ మండలం, డి నెం.612/1, మొత్తం **ఎ. 1.48 సెంట్లు/7163.2 చ॥గ॥ ఇండస్ట్రియల్ భూమి మరియు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు:** తూర్పు: సత్యనారాయణ రాజు యొక్క స్థలం, పడమర: గొడవర్తి సత్యనారాయణ యొక్క స్థలం, దక్షిణం: గుంటూరు నుండి నరసరావుపేట రోడ్డు, ఉత్తరం: డి.నెం. 615 లోని స్థలం.
Location Co-ordinates: 16.311808, 80.363506.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.24-07-2024 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

రెస్క్యూ టీమ్‌లో మోహన్‌లాల్

వయనాడ్ బాధితులకు సాయం చేసేందుకు సినీ తారలు తమ వంతు సాయం చేస్తున్నారు. తాజాగా మలయాళ హీరో మోహన్‌లాల్ ఆ జాబితాలో చేరారు. శిథిలాల కింద, కూలిన ఇళ్ల కింద చిక్కుకున్న వ్యక్తుల కోసం చేస్తున్న రెస్క్యూ ఆపరేషన్‌లో సహాయం చేయడానికి మోహన్ లాల్ శనివారం అక్కడికి చేరుకున్నారు. గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ బాధ్యతల్లో సైనిక శిబిరానికి చేరుకున్న ఆయన సహాయక చర్యలకు నాయకత్వం వహిస్తున్న అధికారులతో మాట్లాడారు. విపత్తు తీవ్రతను ప్రత్యక్షంగా చూస్తేనే అర్థమవుతుందని అన్నారు.

కమల్ రూ.25 లక్షల విరాళం

కేరళలో వరద భీభత్స బాధితుల పునరావాసం కోసం తమిళ హీరో కమల్‌హాసన్ రూ.25 లక్షలు ప్రకటించారు. కేరళ ముఖ్యమంత్రి పినరై విజయ్‌ను కలిసి ఈ మేరకు చెక్కును అందజేశారు.

5న 'దేవర'లో రెండోసాంగ్ విడుదల

ఎన్‌టిఆర్, జాన్వీకపూర్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు తెరకెక్కిస్తున్నారు. యువసుధ ఆర్ట్స్ పతాకంపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్‌టామ్ చాకో తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పాట పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈనెల 5వ తేదీన రెండో పాటను విడుదల చేయబోతున్నామని పేర్కొంది. రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న విడుదల కానుంది. అనిరుధ్ సంగీతాన్ని అందిస్తున్నారు.

'35' ఫ్రెండ్ షిప్ డే కానుక

నివేదా థామస్ నటిస్తున్న తాజా చిత్రం '35'-చిన్న కథ కాదు' ఈ సినిమాను రానా దగ్గుబాటి ప్రొడ్యూస్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫ్రెండ్ షిప్ యాంథెమ్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఫ్రెండ్ షిప్ డే కానుకగా ఈ సాంగ్‌ను ఆగస్టు 4న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విశ్వ, ప్రియదర్శి తదితరులు ఈ చిత్రంలో ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. నంద కిషోర్ ఈమని ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ఆగస్టు 15న ఈ చిత్రం విడుదల కానుంది.

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నేడు కొన్ని పతకాలు ఖాయమయ్యే ఛాన్స్ ఉంది. హాకీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్ విభాగాల్లో సత్తాచాటితే పతకాలు వరించనున్నాయి. పురుషుల హాకీ జట్టు క్వార్టర్స్‌లో బ్రిటన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్‌కు చేరనుండగా.. ఆ తర్వాత పతక రేసులో నిలువనుంది. ఇక బ్యాడ్మింటన్ సంచలనం లక్ష్యసేన్ 2వ సీడ్ విక్టర్ అక్సెల్సన్(డెన్మార్క్)తో సెమీస్ బెర్త్‌కోసం పోటీపడనున్నాడు. అలాగే మహిళా బాక్సర్ లొవ్లీనా బోర్గోహైన్ సెమీస్ బెర్త్‌కోసం క్యూ.లీ(చైనా)తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ బౌట్‌లో బోర్గోహైన్ గెలిస్తే.. ఆమెకు కనీసం కాంస్య పతకం ఖాయం కానుంది.

షూటింగ్‌లో మనుకు హ్యాట్రిక్ మిస్

ఆర్చరీ క్వార్టర్స్‌లో ఓడిన దీపిక కుమారి • నేడు హాకీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్‌లలో కీలక పోరు

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలతో సత్తా చాటిన మహిళా షూటర్ మను భాకర్‌కు హ్యాట్రిక్ పతక అవకాశాన్ని త్రుటిలో చేజార్చుకున్నది. శనివారం జరిగిన 25మీ. పిస్టల్ ఫైనల్లో 28పాయింట్లతో నాల్గోస్థానానికి పరిమితమైంది. ఫైనల్లో మను భాకర్ పతకం కోసం తీవ్ర ప్రయత్నం చేసింది. హంగేరీ షూటర్‌తో ఎలిమినేషన్ రౌండ్‌లో 5 షాట్ టార్గెట్‌లో మను కేవలం మూడింటిని షూట్ చేసింది. అయితే ఎలిమినేషన్ రౌండ్‌లో హంగేరికి చెందిన షూటర్ వెరోనికా మేజర్ 4 హిట్స్ కొట్టింది. 33పాయింట్లతో కొరియా క్రీడాకారిణి జిన్ యాంగ్ తొలి స్థానంలో ఉండగా, ఫ్రాన్స్ షూటర్ కామిల్లీ జెడ్‌జివిస్కీ రెండవ స్థానంలో, వెరోనికా మూడవ స్థానంలో నిలిచారు. ఈ ఒలింపిక్స్‌లో ఇప్పటికే మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్, మిక్స్‌డ్ 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్లలో మను భాకర్ కాంస్య పతకాలు సాధించిన విషయం తెలిసిందే.

మను

దీపిక

ఆర్చరీలో ముగిసిన పోరు
క్వార్టర్స్‌లో ఓడిన దీపిక

పారిస్ ఒలింపిక్స్ ఆర్చరీ విభాగంలో భారత్ పోరు ముగిసింది. మహిళల వ్యక్తిగత విభాగం క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన ఏకైక ఆర్చర్ దీపికా కుమారి పరాజయాన్ని చవిచూసింది. విశ్వ క్రీడల్లో రెండోసారి క్వార్టర్ ఫైనల్ చేరిన దీపిక... శనివారం జరిగిన పోటీలో దక్షిణకొరియా ఆర్చర్ సు హైయన్ చేతిలో 4-6 పాయింట్ల తేడాతో ఓటమిపాలైంది. మూడు సెట్లు ముగిసేసరికి 4-2 పాయింట్లతో ఆధిక్యతలో నిలిచినా.. ఆ తర్వాత వరుసగా రెండు సెట్‌లను చేజార్చుకొని చేజేతులా ఓటమిపాలైంది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో దీపిక 28-26, 25-28, 29-28, 27-29, 27-29(6-4)తో పరాజయం పాలైంది. శుక్రవారం జరిగిన ప్రి క్వార్టర్ ఫైనల్లో అద్భుత విజయంతో క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది.

ఫైనల్‌కు జకోవిచ్

సెర్బియాకు చెందిన మూడో సీడ్ నొవాక్ జకోవిచ్ ఒలింపిక్స్‌లో తొలిసారి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో సెమీఫైనల్లో మాజీ వరల్డ్ నంబర్ ఆటగాడైన జకోవిచ్ 6-4, 6-2తో ఇటలీ కెరటం లొరెంజో ముసెట్టిపై జయకేతనం ఎగురవేశాడు.

హాకీ పురుషుల గ్రూప్ టేబుల్..

పూల్-ఎ	మ్యా	గె	ఓ	డ్రా	పా	చే.గో.	ఇ.గో.	గో.అం
జర్మనీ	5	4	1	0	12	16	6	10
నెదర్లాండ్స్	5	3	1	1	10	16	9	7
బ్రిటన్	5	2	1	2	8	11	7	4
స్పెయిన్	5	2	2	1	7	11	12	-1
ద.కొరియా	5	1	3	1	3	11	17	-6
ఫ్రాన్స్	5	0	4	1	1	8	22	-14
పూల్-బి...								
బెల్జియం	5	4	0	1	13	15	7	8
భారత్	5	3	1	1	10	10	7	3
ఆస్ట్రేలియా	5	3	2	0	9	12	10	2
అర్జెంటీనా	5	2	1	2	8	8	6	2
ఐర్లాండ్	5	1	4	0	3	4	9	-5
న్యూజిలాండ్	5	0	5	0	0	4	14	-10

లొవ్లీనా

హాకీ క్వార్టర్స్‌ఫైనల్స్..

జర్మనీ × అర్జెంటీనా (ఉ.11.30గం॥లకు)
ఇండియా × బ్రిటన్ (మ.1.30గం॥లకు)
బెల్జియం × స్పెయిన్ (సా.4.00గం॥లకు)
నెదర్లాండ్స్ × ఆస్ట్రేలియా (రా.9.00గం॥లకు)

నేడు భారత్ పోటీపడే క్రీడాంశాల్లో కొన్ని..

హాకీ: ఇండియా × బ్రిటన్(మ.1.30గం॥లకు)
బాక్సింగ్ : లొవ్లీనా బోర్గోహైన్ × క్యూ.లీ(చైనా) (సా.3.02)
బ్యాడ్మింటన్ : లక్ష్యసేన్ × విక్టర్ అక్సెల్సన్(డెన్మార్క్) సా.3.30గం॥లకు)

భారత్, శ్రీలంక రెండో వన్డే నేడు
పొంచివున్న వర్షం ముప్పు

మ.2.30 గం॥ల నుంచి

కొలంబో: తొలి వన్డే గెలుపు ముంగిట టై చేసుకొని సంతృప్తి పడిన భారతజట్టు.. నేడు శ్రీలంకతో రెండో వన్డేకు సిద్ధమైంది. ఆదివారం టీమిండియా, శ్రీలంక మధ్య జరిగే రెండో వన్డేకు వర్షం ముప్పు పొంచి ఉన్నట్లు ఇక్కడి వాతావరణశాఖ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. రెండో వన్డే జరిగే ప్రేమదాస స్టేడియంలో మ్యాచ్ ఆరంభానికి ముందే వర్షం పడనుందని తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 12నుంచి వాన కురిసే అవకాశం 38 శాతం ఉందని, అదే సాయంత్రం పూట చినుకులు పడే ఛాన్స్ 41 శాతం నుంచి 63 శాతం ఉన్నట్లు పేర్కొంది. ఒకవేళ వాన కారణంగా రెండో వన్డే రద్దయితే మూడో మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది.

టీమిండియా చేజేతులా...

శ్రీంకతో శుక్రవారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఓటమి ముంగిట టై తో సంతృప్తి పడాల్సి వచ్చింది. స్వల్ప ఛేదనలో విజయానికి ఒక్క పరుగు అవసరమైన దశలో చివరి రెండు వికెట్లు కోల్పోయి టైతో సరిపెట్టుకుంది. శ్రీలంక నిర్దేశించిన 231పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కెప్టెన్ రోహిత్ శర్మ(58) అర్ధ శతకంతో మెరవగా.. అక్షర్ పటేల్(33), కేఎల్ రాహుల్(31)లు విలువైన ఇన్నింగ్స్‌తో జట్టును గెలుపు వాకిట నిలిపారు. వీళ్లిద్దరూ ఔటయ్యాక ఆల్‌రౌండర్ శివం దూబే(25) ధనాధన్ బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ముగించినంత పని చేశాడు. లంక కెప్టెన్ చరిత అసలంక వేసిన 48వ ఓవర్లో దూబే బౌండరీ బాదగా స్కోర్ సమం అయింది. కానీ, అసలంక వరుస బంతుల్లో దూబే, అర్ష్‌దీప్ సింగ్‌లను ఎల్బీగా వెనక్కి పంపడంతో అనూహ్యంగా తొలి వన్డే మ్యాచ్ టైగా ముగిసిన సంగతి తెలిసిందే.

జట్లు(అంచనా)..

ఇండియా: రోహిత్(కెప్టెన్), గిల్, కోహ్లి, రాహుల్, పంత్(వికెట్ కీపర్), దూబే, అక్షర్, కుల్దీప్, సిరాజ్, అర్ష్‌దీప్, సుందర్/పరాగ్.

శ్రీలంక: అసలంక(కెప్టెన్), నిస్సంక, ఫెర్నాండో, కుశాల్ మెండీస్(వికెట్ కీపర్), సమరవిక్రమ, లైనగే, వెల్లెలిగే, హసరంగ, తీక్షణ, అసితా, కరుణరత్నే/ధనుంజయ.

పతకాల పట్టిక(టాప్-10)

	దేశం	స్వ	ర	కా	మొ
1.	చైనా	16	11	9	36
2.	ఫ్రాన్స్	12	14	15	41
3.	ఆస్ట్రేలియా	12	7	5	24
4.	అమెరికా	11	20	20	51
5.	బ్రిటన్	10	10	12	32
6.	ద.కొరియా	9	6	5	20
7.	జపాన్	8	4	8	20
8.	ఇటలీ	6	8	4	18
9.	నెదర్లాండ్స్	5	4	4	13
10.	జర్మనీ	4	3	2	9
50.	ఇండియా	0	0	3	3

గమనిక: స్వ:స్వర్ణం, ర:రజతం; కా:కాంస్యం; మొ:మొత్తం

బడి అమ్మ ఒడి

పిల్లల బోసి నవ్వులు
పిల్లల అల్లరి పనులు
పిల్లల చిలిపి తగవులు
పిల్లల తుంటరి ఆటలు
పిల్లల ముద్దు మాటలు
పిల్లలు ఆలపించే గేయాలు
పిల్లలు వినిపించే పాటలు
పిల్లలు పుట్టిన రోజున
పంచే తీపి మిఠాయిలు
పిల్లలు బడితోటలో
ఎగిరే రంగుల సీతాకోక చిలుకలు
పిల్లలు చదవలేదని
గురువులు చివాట్లు పెట్టినా
గురువుల బోధనలకు ఆతురతో
ఎదురుచూసే పిల్లల చూపులు
గైర్హాజరైన పిల్లలకోసం వాకాబులు
ఆటలతో చదువులు
పాటలతో పాఠాలు
గురువులే నేస్తాలు
గురుశిష్యుల అనుబంధం
కన్నూరెప్ప సంబంధం
ఆనందపు అనుభూతుల్ని
మూటగట్టే అమ్మ ఒడే మన బడి

- సురేంద్ర రొద్ద ,
94915 23570

జంట పదాలు రాయండి

పిల్లలూ, ఈ కింద ఇచ్చిన పదాలకు సరిగ్గా సరిపోయే జంట పదాలను రాయండి. జత చేయాల్సిన పదాలు పక్కన ఉన్నాయి.
క్రీం, చెక్క, గంట, మేషాలు, వాన, కవ్వం, జామ్, కర్ర, వాన, గుత్తి, లడ్డు, బండి

బడి--	ఐస్-
తోపుడు--	గులాబ్--
గంధం--	రవ్వ--
అప్పడాల--	గాలి--
మజ్జిగ--	మీన---
పప్పు--	ఎండా--

నేను గీసిన బొమ్మ

టి.లక్ష్మి సోమ,
9వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి, గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రజాకవి, నాటకకారుడు వడ్లమూడి నాగేశ్వరరావుకి ఇది శత జయంతి సంవత్సరం. ఆయన రచించిన ఎన్నో పాటలు ప్రజానాట్యమండలి కళాకారుల గళాల్లో మార్మోగాయి. ఇప్పటికీ వడ్లమూడి గీతాలు అభ్యుదయ వేదికలపై సందర్భోచితంగా వినపడుతూ ఉంటాయి. ఆయన రచించిన 'అమ్మ', 'రంగి' వంటి నాటకాలు ఎన్నో చోట్ల ప్రదర్శితమై, వేలాదిమందిని కదలించాయి. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నాడు వడ్లమూడి నాగేశ్వరరావు శత జయంత్యుత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆయన కుమార్తె ఉదయలక్ష్మి పంచుకుంటున్న జ్ఞాపకాలు ఇవి.

నాన్న పాడిన జీవనగీతం

మా నాన్న వడ్లమూడి నాగేశ్వరరావు ప్రజాకవి. నాటకకారుడు. నాకు మాత్రం పాట పరమార్థం ఎరుక పరచిన గురువు. కాబట్టి, నాన్నంటే నాకు మొదటి గుర్తొచ్చేది పాటే. ఆయన జీవితంలో పాట అంతర్భాగం. జీవితం విసిరిన అనేకానేక సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో అది ఆయనకు సైదోడు కూడా అయిందనుకుంటాను..

నాన్న ప్రకారం పిల్లల్ని పెంచడమంటే వారిని స్వేచ్ఛగా ఎదగనివ్వడమే. ఎదిగేందుకు ఊతమివ్వడమే. మానసిక మేధో వికాసానికి చేయగలిగిందేదో చేయడమే. ఇవన్నీ మనసు పెట్టి చేశారు నాన్న.

నేను నేనుగా తలెత్తుకుని జీవనయానం సాగించడానికి.. మానవ విలువలు పాటించడానికి.. కాలం విసురుతున్న మాయాజాలపు వలల్లో చిక్కుకోకుండా స్థిరంగా నిలవడానికి కావలసిన భూమిక ఏర్పరచింది నాన్నే. ఆ తర్వాత నా ప్రపంచం కాస్త విస్తరించి వుండొచ్చు. జీవనతత్వం మరి కాస్త బోధపడి వుండొచ్చు. కానీ, వీటి మూలాలు తొలి యవ్వనదశలో ఆయనతో జరిపిన సంభాషణల్లోనే వున్నాయనిపిస్తుంది. నాన్న వందో జయంతి వేళ నాటి జ్ఞాపకాలు కొన్ని నలుగురితో పంచుకోవాలనిపిస్తోంది.

• • •

70వ దశకం ప్రథమార్థం. బహుశా ఏడేళ్ల వయసనుకుంటాను. ఓ రాత్రి ఇంటి వెనుక వాకిట్లో పడుకుని సినిమా పాట పాడుకుంటుండగా పిలిచారు నాన్న. తాను రచించిన 'సుందర భారతమందరిది' పాట నేర్పారు. అది నాన్న నేర్పిన మొదటి పాట. అది మొదలు ఆయన మరణించేవరకూ (1986 జనవరి 20) ఎన్నో పాటలు వినిపించారు. అందులో జనం పాటలున్నాయి. సినీ గీతాలున్నాయి. జానపద బాణీలున్నాయి. ఆయన పాడిన 'మల్లీశ్వరి' సినిమా పాటలు ఇప్పటికీ వెన్నాడుతున్నాయి. 'మనసున మల్లెలు మాలలూగెనే' గీతంతో మొదలెట్టి.. 'కోతిబావకు పెళ్లంట / కోవెలతోట విడిదంట' వరకూ పలు గీతాల్ని పరిచయం చేసింది నాన్నే. నాద మాధుర్యాన్ని తొలిసారి చవి చూసింది నాన్న గొంతులోనే.

• • •

నాన్న నాకు పాడి వినిపించిన తొలి కవిత శ్రీశ్రీ 'పొలాలనన్నీ.. హలాల దున్నీ' (ప్రతిజ్ఞ). అప్పటికి హైస్కూలు విద్యార్థిగా నాకు తెలిసింది పద్యాలే. అందుకు భిన్నమైన నడకతో, ఆధునిక వస్తువుతో అల్లిన పై కవిత కాస్త కదిలించింది. లయబద్ధంగా పాడిన తీరు వల్ల బాగా గుర్తుండిపోయింది. మా అన్నయ్య సుబ్బారావు కాలేజీ నుంచి తెచ్చిన మేగజైను శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని కూసింత పరిచయం చేసింది. అందులో ఉటంకించిన కవితా భాగాలు చదివిన కొద్దీ చదవాలనిపించాయి. ఆ తర్వాత మొదలైన కళాశాల పర్వంలో (1979-84) పలు కవితా ధోరణులు పరిచయమయ్యాయి. లోపలి ప్రపంచం కాస్త విస్తృతమయ్యింది. తెలుసుకున్న విషయాల గురించి ఇష్టంగా మాట్లాడటం మొదలైంది. ఈ పరిణామాలే నన్ను డిగ్రీ ఆఖరి సంవత్సరంలో కాలేజీ తెలుగు అసోసియేషన్ కార్యదర్శిని చేశాయి. తెలుగు లెక్చరర్ ఒలేటి విజయలక్ష్మి గారు అందించిన ఉత్సాహ ప్రోత్సాహాలు ఒకవైపూ.. నాన్నతో జరిపిన సంభాషణలు మరొక వైపూ.. నన్ను పదునుదేల్చాయి. కళాశాల చదువు ముగించుకుని బయటకు రాబోతున్న వేళ తెలుగుశాఖ అధ్యాపకులు మూడు పుస్తకాలు బహూకరించారు. కడియాల రామమోహన్ రాయ్ రచించిన 'తెలుగు కవితా వికాసం' (1947-80) అందులో ఒకటి. అదే కాలంలో రాహుల్ సాంకృత్యాయన్ రచించిన 'ఓల్గా సే గంగా' 'మహోన్నత మానవుడు', టాల్‌స్టాయి 'యుద్ధము-శాంతి' పుస్తకాలను నాన్న పరిచయం చేశారు.

• • •

నాన్న రాసిన పలు పాటలకు నేను తొలి శ్రోతను. జూనియర్ ఇంటర్ రోజుల్లో.. 'అమ్మరో మాయమ్మ అర ముసుగుబొమ్మ / ఎన్నుకున్నది నిన్నెందుకు మన్ను మేసేటందుకా?' పాట రాసి వినిపించారు. ఆకులవారి వీధిలోని మార్క్సిస్ట్ కార్యాలయానిక్కి పాటతో కలిపి నన్నూ తీసుకెళ్లారు. ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశంలో కూర్చోబెట్టారు. అది బయట ప్రపంచంలో నేను పాల్గొన్న తొలి పెద్ద సమావేశం. మరిన్ని జనం పాటలు విన్న మొదటి సందర్భం. అక్కడున్నంత సేపూ ఇంట్లో వున్నట్టే అనిపించింది.

కొద్ది మాసాల తర్వాత, మోటూరు ఉదయం గారింటికి తీసుకెళ్లారు నాన్న. ఆ రోజు 'సుందర భారతమందరిది' (సందేశం) గేయాన్ని మరో బాణీలో విన్నాను. మనసును తాకేలా గానం చేసిన టి.ప్రభావతిని (పాలకొల్లు) కలుసుకోగలిగాను. నాకు గుర్తున్నంతవరకూ ఆ బాణి సమకూర్చింది వేపా నరసింహారావు గారు. నాన్న రచించిన 'సందేశం' 'మా రాజులొచ్చారు' (రంగి) తదితర నృత్య రూపకాల్ని, 'కాంతిరేఖ' 'మా నిర్ణయం' నాటకాల్ని తన భుజాలకెత్తుకుని మద్రాస్, హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు పరిచయం చేశారు ఉదయం గారు. 'రంగి అత్యవసర పరిస్థితిని లెక్క చేయలేదు. ఆంధ్ర దేశమంతా తిరిగింది. అన్యాయాన్ని- అక్రమాల్ని- దౌర్జన్యాన్ని నిర్భయంగా విమర్శించగలిగింది. ఆమె నోరు విప్పేసరికి పండిత పామరులంతా నిశ్చేష్టులయ్యారు' అని ఆ రూపకానికి రాసిన ముందుమాటలో వివరించారామె. విజయవాడలో వేలాది ప్రజల ముందు 'రంగి' నృత్యం ప్రదర్శితమైంది.

• • •

జక్కంపూడి సుందరకృష్ణ గారు అరుణా షూ స్టోర్స్ మేనేజింగ్ పార్టనర్. నాన్న ఉద్యమ స్నేహితుల్లో ఒకరు. కొన్నాళ్లు 'రంగస్థలం' పత్రిక నడిపారు. కొత్త సంవత్సరం మొదలయ్యే రోజున సుందరకృష్ణ గారు గ్రీటింగ్ కార్డు పంపేవారు. దానిపై 'కళాకారుడు మానవ హృదయ నిర్మాత' అనే కొటేషన్ ముద్రించి వుండేది. హైస్కూలు రోజుల్లో ఆ మాటను పరిచయం చేసిన సుందరకృష్ణ గారి ఆఫీసుకి తీసుకెళ్లారు నాన్న. గాంధీనగర్ హనుమాన్ పేటలోని ఆ కార్యాలయం మేడ మీద రాత్రి పొద్దు పోయేవరకూ మిత్రులతో సమావేశమయ్యారు. ఆ రోజు నాన్న గొంతులో 'నాగరీకులు' నాటకం వినడం భలేలా అన్పించింది.

నేను మొదట చూసిన నాన్న నాటకం 'అమ్మ'. మాక్సిం గోర్కీ అమ్మ నవలకు నాటకీకరణ. 'మలి సంజెకు తొలి సంజెకు మధ్య కాల సంచారులు / మన్ను మిన్ను ఏకమైన వెన్ను చూపనట్టివారు' అనే పంక్తులతో మొదలవుతుంది అందులోని ఓ నేపథ్య గీతం. అది కమ్యూనిస్టు నేతల పరిచయ గీతం. 'వారికోపమొక శాపమై / వారి బాధ మీ మృత్యువై / మీ పాలన గూల్చులే / ప్రజ విముక్తి చెందులే..' అనే గీతంతో నాటకం ముగుస్తుంది. రెండో నేపథ్య గీతం 'మా నిర్ణయం' నాటిక ముగింపులో కూడా వినపడుతుంది. ఇలాంటి పాటలు కూడా నాన్న వినిపిస్తుండేవారు. వాటిని వింటూ వింటూనే నేర్చుకున్నాం నేనూ, మా చెల్లి పద్మ.

• • •

ఓ రోజు కాలేజీలోకి అడుగుపెట్టగానే కారిడార్‌లో కనిపించారు నాన్న. మర్నాడు జరగబోయే ప్రజానాట్యమండలి విజయవాడ డివిజన్ మహాసభకు రమ్మని చెప్పి వెళ్లిపోయారు. సభల పనుల్లో పడి ఆయన అంతకు ముందురోజు రాత్రి ఇంటికి రాలేదు. అంచేత, కాలేజీకి వచ్చి సభ గురించిన సమాచారమిచ్చి వెళ్లారు. అప్పుడు నేను బీఏ సెకండియర్ విద్యార్థిని. ఎస్ఎఫ్ఐ కార్యకర్తని. నన్ను ప్రజానాట్యమండలి కళాకారిణిగా చూడాలని నాన్న భావించారో ఏమో గానీ, కాలేజీకి వచ్చి మరీ పిలిచారు. కాబట్టి సభకి వెళ్లి తీరాలనిపించింది. వెళ్లి నాలుగు పాటలు పాడినందుకు విజయవాడ డివిజన్ కమిటీ సభ్యురాలిగా ఎన్నుకోబడ్డాను. కానీ, కళారంగంలో పనిచేసింది లేదు.

• • •

నాన్న రైతు సంఘంలో పని చేశారు. రైతాంగ సమస్యలపై రాసిన వినతి పత్రాలూ, కరపత్రాలూ, నూతన వరి వంగడాలూ ఎరువులూ వంటి వాటిపై వ్యవసాయశాఖ ప్రచురించిన బ్రోచర్లూ ఇంట్లో వుండేవి. ఒక్కోసారి రైతులకు సంబంధించిన అంశాల్ని ఆయన డిక్టేట్ చేస్తుంటే నేను రాస్తుండేదాన్ని. రైతుసంఘం కృష్ణాజిల్లా మహాసభ నివేదిక యావత్తూ రాయించారు ఓసారి. (ఆ నివేదిక కోసం వంగల సుబ్బారావు గారు సన్నటి జల్లులో తడుస్తూ మా ఇంటికి వచ్చిన జ్ఞాపకం ఇప్పటికీ పచ్చగానే వుంది) అలాంటి సందర్భాల్లోనే వ్యవసాయ రంగానికి సంబంధించిన కొత్త కొత్త పదాలు పరిచయమయ్యాయి. జర్నలిజంలోకి వచ్చిన తర్వాత అవి ఉపయోగపడ్డాయి.

• • •

50వ దశకం నుంచి వెలువడిన వడ్లమూడి పాటలు ఇప్పటికీ ప్రాసంగికతను కోల్పోలేదు. నిజానికి ఇలా చెప్పాల్సి వస్తున్నందుకు చెప్పలేనంత ఆవేదనగా వుంది. 'ప్రగతి నిరోధక శక్తులు పెరిగి ప్రజల హక్కుల్ని బలి'గొనడం.. 'పలు తెరగుల ప్రజ విభజన' జరగడం.. 'మైనార్టీ ప్రజ మానప్రాణములకు' విలువ లేకపోవడం వంటి పరిణామాలు ఆందోళన గొల్పుతున్నాయి. మానవ విలువలు విధ్వంసమవుతున్న వేళ.. మనుషుల మధ్య విద్వేషాగ్నులు ప్రజ్వరిల్లుతున్న వేళ.. భావవిప్లవ దిశగా సృజనాత్మక ఆచరణ పద్ధతుల్ని నిర్దేశించుకోవాల్సి వుంది. ఇప్పటికే ఈ దిశగా సాగుతున్న చర్చను ముందుకు తీసుకుపోవడమే.. 'సత్యమూ శాంతీ సమతధర్మమూ' స్థాపించే దిశగా ప్రయాణం కొనసాగించడమే వడ్లమూడికి అర్పించగల నిజమైన నివాళి.

- ఉదయలక్ష్మి, వడ్లమూడి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68